విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

శుక్రవారం 09 ఆగస్టు 2024 8 పేజీలు

కిడ్నీ బాధిత ప్రాంతాలకు
కృష్ణా జలాలు సరఫరా చేయండి

- కొండపల్లి, ఇబ్రహీంపట్నం ప్రాంతాలలో పారిశ్రామిక కాలుష్యాన్ని నివారించండి
- సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ డిమాండ్
- ఈ నెల 27, 28, 29 తేదీలలో ఎ.కొండూరు నుండి విజయవాడ కలెక్టరేట్ వరకు సీపీఐ 'ప్రజా ఆరోగ్య పరిరక్షణ పాదయాత్ర'

విశాలాంధ్ర-విజయవాడ: ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ ఎ.కొండూరు గంపలగూడెం మండలాలు మరో ఉద్దానంగా మారక ముందే ఆయా మండలాల్లో కిడ్నీ బాధితులను కాపాడాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ అన్నారు. స్థానిక హనుమాన్ పేట దాసరిభవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎ.కొండూరు, గంపలగూడెం మండలాలు కిడ్నీ బాధితుల ఆవాస కేంద్రాలుగా మారిపోతున్నాయన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో ఎ.కొండూరు, చీమలపాడు పరిసర ప్రాంతాల గ్రామ, గిరిజన తండాలలో 300 మందికి పైగా, ఎ.కొండూరు మండలం హనుమాన్‌లంక గ్రామంలో 40 మందికి పైగా గిరిజనులు ప్రాణాలు వదిలారని ఆవేదన వ్యక్తం చేశారు. వందల మంది కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారని చెప్పారు. తాము త్రాగుతున్న మంచినీళ్ళే కబలిస్తున్నా ఊరు వదల లేక ఊపిరి వదులుతున్నారని పేర్కొన్నారు. 50కోట్ల రూపాయలతో కృష్ణా జలాలను త్రాగునీటిని పైప్‌లైన్ల ద్వారా సరఫరా చేస్తామని చెప్పిన నాటి ప్రభుత్వ వాగ్దానాలు ఆచరణలో నేటికీ అమలు కాలేదని విమర్శించారు. ఫ్లోరైడ్, సిలికాన్ కలిసిన నీటిని త్రాగిన గిరిజన తండాల ప్రజలు కిడ్నీ వ్యాధి బారినపడి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం కంటితుడుపుగా ఏర్పాటు చేసిన ఎ.కొండూరు డయాలసిస్ సెంటర్లో అర్హత కలిగిన నిపుణులు, అంబులెన్స్ లేకపోవుట వలన గిరిజనుల ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "జలజీవన్ మిషన్" అడుగు ముందుకు కదలలేదన్నారు. కొండపల్లి, ఇబ్రహీంపట్నంలలో -మిగతా 2 లో ...

వయనాడ్ బాధితుల సహాయార్థం
సీపీఐ విరాళాల సేకరణ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కేరళ వయనాడ్ వరద బాధితుల సహాయార్థం సీపీఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా గురువారం సీపీఐ నాయకులు విరాళాలు సేకరిం చారు. అధిక వర్షాలు, వరదలు, కొండ చర్యలు విరిగిపడి తీవ్రంగా నష్టపోయిన వయనాడ్ ప్రాంత ప్రజలను ఆదు కోవాలంటూ సీపీఐ నగర కార్య దర్శి కోట మాల్యాద్రి కోరారు.

కట్టాకు చేనేత రత్న అవార్డు

విశాలాంధ్ర-పెడన : ప్రపంచ చేనేత దినోత్సవ సందర్భంగా యునెస్కో అఖిల భారత చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేనేత రత్న రామనాథం జగన్ మోహన్ రావు మెమోరియల్ అవార్డుని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘ మాజీ అధ్యక్షులు కట్టా హేమ సుందర్‌రావుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో బందారు ఆనంద ప్రసాద్, పిల్లలమర్రి నాగేశ్వరరావు, గుత్తికొండ కొండలరావు, రామనాథం పరమేశ్వరరావు , గుత్తికొండ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకే టిడ్కో ఇళ్ల హక్కు పత్రాలు

మంత్రి నారాయణ, ఎమ్మెల్యే ప్రత్తిపాటి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: టిడ్కో ఇళ్ల విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని, సకల వసతులతో టిడ్కో ఇళ్లు పూర్తి చేస్తామని, వాటిల్లో నిజమైన లబ్ధిదారులకు మాత్రమే హక్కు పత్రాలు జారీ చేస్తామని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి నారాయణ, మాజీమంత్రి, చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గేటెడ్ కమ్యునిటీల స్థాయిలో టిడ్కో ఇళ్ల ప్రాంగణాలు అభివృద్ధి చేస్తున్నామని, మార్చి చివరి నాటికి అన్ని హంగులతో వాటిని లబ్ధిదారులకు అందిస్తామని వారిద్దరు వెల్లడించారు. గురువారం చిలకలూరిపేటలో అన్న క్యాంటీన్ భవనం, టిడ్కో గృహ సముదాయాన్ని మంత్రి నారాయణ, స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పరిశీలించారు. తొలుత చిలకలూరిపేట ఎన్ఆర్‌టీ సెంటర్‌లోని అన్న క్యాంటీన్ భవనాన్ని -మిగతా 2 లో ...

ఆదివాసీ దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు

మంత్రి గుమ్మడి సంధ్యారాణి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర గిరిజన, శిశుసంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఈనెల 9వ తేదీన నిర్వహించనున్న ఆదివాసీ దినోత్సవ వేడుకల ఏర్పాట్లును మంత్రి గురువారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజనులను ఆర్థికంగా బలోపేతం చేసి సమాజంలో సమానత్వాన్ని కల్పిం చేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. వివిధ ప్రాంతాలకు చెందిన ఆదివాసీల సంస్కృతులు, భాషల సంరక్షణ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, గిరిజన ప్రజల జీవన పరిస్థితులు, ఆరోగ్యం, ఆర్థిక వ్యవస్థలో మార్పులను తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు వెళు తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల ప్రజాప్రతినిదులు, గిరిజనులు -మిగతా 2 లో ...

జీఓ 117 రద్దు చేయాలి : విద్యాసాగర్ 4

దక్షిణ భారతదేశానికి గోల్డ్ హబ్‌గా మంగళగిరి 5

స్వాతంత్ర్య దినోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు 5

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలి : జెడ్పీ సీఈవో ఆనందబాబు 3

అప్రజాస్వామిక పాలనను అంతమొందిద్దాం

- అఖిలపక్ష సమావేశంలో ఎమ్మెల్యే మండలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : వైసీపీ పాలనలో అప్రకటిత ఎమర్జెన్సీతో అప్రజాస్వామిక పరిపాలన సాగిందని, దాని సమూలంగా అంతమందించేందుకు అన్ని రాజకీయపక్షాలు కలిసి రావాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. ఆయన మాట్లాడు తూ గత ప్రభుత్వ అసమర్ధ, అవినీతి విధానాలను తమతో పాటు వామపక్షాలు విస్తృత ప్రచారం చేసి ప్రజలను చైతన్య పరిచారన్నారు. ప్రజల పక్షాన గత ప్రభుత్వ దోపిడీపై పోరాడిన తమకు ప్రజలు సంపూర్ణ విజయాన్ని అందించారన్నారు. అఖిలపక్ష పార్టీలతో కలిసి చేసిన కృష్ణాడెల్టా ఉద్యమం పులిచింతల ప్రాజెక్టు సాధనకు, -మిగతా 2 లో ...

డ్రెయిన్లలో డీసిల్టింగ్ చేయాలి

నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర

2

విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

శుక్రవారం 09 ఆగస్టు 2024 8 పేజీలు

కిడ్నీ బాధిత ప్రాంతాలకు
కృష్ణా జలాలు సరఫరా చేయండి

- కొండపల్లి, ఇబ్రహీంపట్నం ప్రాంతాలలో పారిశ్రామిక కాలుష్యాన్ని నివారించండి
- సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ డిమాండ్
- ఈ నెల 27, 28, 29 తేదీలలో ఎ.కొండూరు నుండి విజయవాడ కలెక్టరేట్ వరకు సీపీఐ 'ప్రజా ఆరోగ్య పరిరక్షణ పాదయాత్ర'

విశాలాంధ్ర-విజయవాడ: ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ ఎ.కొండూరు గంపలగూడెం మండలాలు మరో ఉద్దానంగా మారక ముందే ఆయా మండలాల్లో కిడ్నీ బాధితులను కాపాడాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ అన్నారు. స్థానిక హనుమాన్ పేట దాసరిభవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎ.కొండూరు, గంపలగూడెం మండలాలు కిడ్నీ బాధితుల ఆవాస కేంద్రాలుగా మారిపోతున్నాయన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో ఎ.కొండూరు, చీమలపాడు పరిసర ప్రాంతాల గ్రామ, గిరిజన తండాలలో 300 మందికి పైగా, ఎ.కొండూరు మండలం హనుమాన్‌లంక గ్రామంలో 40 మందికి పైగా గిరిజనులు ప్రాణాలు వదిలారని ఆవేదన వ్యక్తం చేశారు. వందల మంది కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారని చెప్పారు. తాము త్రాగుతున్న మంచినీళ్ళే కబలిస్తున్నా ఊరు వదల లేక ఊపిరి వదులుతున్నారని పేర్కొన్నారు. 50కోట్ల రూపాయలతో కృష్ణా జలాలను త్రాగునీటిని పైప్‌లైన్ల ద్వారా సరఫరా చేస్తామని చెప్పిన నాటి ప్రభుత్వ వాగ్దానాలు ఆచరణలో నేటికీ అమలు కాలేదని విమర్శించారు. ఫ్లోరైడ్, సిలికాన్ కలిసిన నీటిని త్రాగిన గిరిజన తండాల ప్రజలు కిడ్నీ వ్యాధి బారినపడి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం కంటినీటి తుడుపుగా ఏర్పాటు చేసిన ఎ.కొండూరు డయాలసిస్ సెంటర్లో అర్హత కలిగిన నిపుణులు, అంబులెన్స్ లేకపోవుట వలన గిరిజనుల ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "జలజీవన్ మిషన్" అడుగు ముందుకు కదలలేదన్నారు. కొండపల్లి, ఇబ్రహీంపట్నంలలో -మిగతా 2లో ...

వయనాడ్ బాధితుల సహాయార్థం
సీపీఐ విరాళాల సేకరణ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కేరళ వయనాడ్ వరద బాధితుల సహాయార్థం సీపీఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా గురువారం సీపీఐ నాయకులు విరాళాలు సేకరించారు. అధిక వర్షాలు, వరదలు, కొండ చర్యలు విరిగిపడి తీవ్రంగా నష్టపోయిన వయనాడ్ ప్రాంత ప్రజలను ఆదుకోవాలంటూ సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి కోరారు.

కట్టాకు చేనేత రత్న అవార్డు

విశాలాంధ్ర-పెదన : ప్రపంచ చేనేత దినోత్సవ సందర్భంగా యునెస్కో అఖిల భారత చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేనేత రత్న రామనాథం జగన్ మోహన్ రావు మెమోరియల్ అవార్డుని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘ మాజీ అధ్యక్షులు కట్ట హేమ సుందర్‌రావుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో బందారు ఆనంద ప్రసాద్, పిల్లలమర్రి నాగేశ్వరరావు, గుత్తికొండ కొండలరావు, రామనాథం పరమేశ్వరరావు , గుత్తికొండ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకే టిడ్కో ఇళ్ల హక్కు పత్రాలు

మంత్రి నారాయణ, ఎమ్మెల్యే ప్రత్తిపాటి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: టిడ్కో ఇళ్ల విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని, సకల వసతులతో టిడ్కో ఇళ్లు పూర్తి చేస్తామని, వాటిల్లో నిజమైన లబ్ధిదారులకు మాత్రమే హక్కు పత్రాలు జారీ చేస్తామని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి నారాయణ, మాజీమంత్రి, చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గేటెడ్ కమ్యూనిటీల స్థాయిలో టిడ్కో ఇళ్ల ప్రాంగణాలు అభివృద్ధి చేస్తున్నామని, మార్చి చివరి నాటికి అన్ని హంగులతో వాటిని లబ్ధిదారులకు అందిస్తామని వారిద్దరు వెల్లడించారు. గురువారం చిలకలూరిపేటలో అన్న క్యాంటీన్ భవనం, టిడ్కో గృహ సముదాయాన్ని మంత్రి నారాయణ, స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పరిశీలించారు. తొలుత చిలకలూరిపేట ఎన్ఆర్‌టీ సెంటర్‌లోని అన్న క్యాంటీన్ భవనాన్ని -మిగతా 2లో ...

ఆదివాసీ దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు

మంత్రి గుమ్మడి సంధ్యారాణి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర గిరిజన, శిశుసంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఈనెల 9వ తేదీన నిర్వహించనున్న ఆదివాసీ దినోత్సవ వేడుకల ఏర్పాట్లును మంత్రి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజనులను ఆర్థికంగా బలోపేతం చేసి సమాజంలో సమానత్వాన్ని కల్పించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. వివిధ ప్రాంతాలకు చెందిన ఆదివాసీల సంస్కృతులు, భాషల సంరక్షణ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, గిరిజన ప్రజల జీవన పరిస్థితులు, ఆరోగ్యం, ఆర్థిక వ్యవస్థలో మార్పులను తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల ప్రజాప్రతినిధులు, గిరిజనులు -మిగతా 2లో ...

జీఓ 117 రద్దు చేయాలి : విద్యాసాగర్ 4

దక్షిణ భారతదేశానికి గోల్డ్ హబ్‌గా మంగళగిరి 5

స్వాతంత్ర్య దినోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు 5

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలి : జెడ్పీ సీఈవో ఆనందబాబు 3

అప్రజాస్వామిక పాలనను అంతమొందిద్దాం

- అఖిలపక్ష సమావేశంలో ఎమ్మెల్యే మండలి

విశాలాంధ్ర-అవనిగడ్డ: వైసీపీ పాలనలో అప్రకటిత ఎమర్జెన్సీతో అప్రజాస్వామిక పరిపాలన సాగిందని, దాని సమూలంగా అంతమందించేందుకు అన్ని రాజకీయపక్షాలు కలిసి రావాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ అసమర్థ, అవినీతి విధానాలను తమతో పాటు వామపక్షాలు విస్తృత ప్రచారం చేసి ప్రజలను చైతన్య పరిచారన్నారు. ప్రజల పక్షాన గత ప్రభుత్వ దోపిడీపై పోరాడిన తమకు ప్రజలు సంపూర్ణ విజయాన్ని అందించారన్నారు. అఖిలపక్ష పార్టీలతో కలిసి చేసిన కృష్ణాడెల్టా ఉద్యమం పులిచింతల ప్రాజెక్టు సాధనకు, -మిగతా 2లో ...

డ్రెయిన్లలో డీసిల్టింగ్ చేయాలి

నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర

ఉత్కంఠ భరితంగా చైర్మన్ ఎన్నిక

విశాలాంధ్ర-కృత్తివెన్ను : లక్ష్మీపురం ఉన్నత పాఠశాలలో పాఠశాల కమిటీ ఎన్నికలు పంచాయతీ ఎన్నికలు తల పిస్తూ ఉత్కంఠగా సాగాయి. ఈ ఎన్నికల్లో టిడిపి కూటమి లో ఒక వర్గానికి చెందిన అభ్యర్థులు ఏకపక్షంగా విజయం సాధించారు. లక్ష్మీపురం గ్రామ తెలుగుదేశం పార్టీ కూటమిలో సాధారణ ఎన్నికల నుండి రెండు వర్గాలుగా ఉన్నారు. ఈ రెండు వర్గాలు మధ్యన స్కూల్ కమిటీ ఎన్నికల్లో పోటీ అనివార్యమైంది. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నిలబెట్టిన ప్యానల్ కు వ్యతిరేకంగా రెబల్ అభ్యర్థులు ఏకపక్షంగా విజయం సాధించారు. పంచాయతీ ఎన్నికలను తలపిస్తూ ఉత్కంఠ భరితంగా సాగిన ఎన్నికలలో పార్టీ అధ్యక్షుడు నిలబెట్టిన అభ్యర్థులు చిత్తుగా ఓడిపోవడం గమనార్హం. ఉదయం నుండి స్కూల్ ప్రాంగణంలో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. దీంతో స్థానిక ఎస్సై కే నాగరాజు తన సిబ్బందితో వచ్చి పరిస్థితులను చక్కదిద్దారు. ఎన్నికల్లో కొప్పర్తి భాస్కరరావును చైర్మన్ ఎన్నుకున్నారు. తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి పిన్నింటి రత్తయ్యతో పాటు బాలయేసు, పాలపర్ తాతాజీ అందే రామాంజనేయులు, కొప్పర్తి రంగారావు, పులగం ఏసుబాబు, ఎలుబండి కృష్ణ, చిలంకుర్తి శివకృష్ణ, ఉప సర్పంచ్ చామన గంగాజలం చైర్మన్ అభినందించారు. అలాగే మండలంలో 67 పాఠశాలల్లో చైర్మన్ ఎన్నికలు జరిగాయని ఎంఈఓ బి త్రిపుర సుందరీ దేవి తెలిపారు. అన్నిచోట్ల ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లు ఆమె తెలిపారు.

మొవ్వ మండలంలో..

విశాలాంధ్ర-కూచిపూడి : విద్యాశాఖ ఆధ్వ ర్యంలో గురువారం కొనసాగిన స్కూల్ మాని ట్రింక్ కమిటీ పాలకమండలి అధిక శాతం అధి కార పార్టీ మద్దతు సభ్యులే ఎన్నుకోబడ్డారు. ప్రతి తరగతి నుంచి ముగ్గురు చొప్పున ఎన్నుకొని వారిలో నుంచి చైర్మన్ వైస్ చైర్మన్ లను ఎన్నుకున్నారు. హై స్కూల్స్ వారీగాచైర్మన్, వైస్ చైర్మన్ వీరే... శీలం వెంకటేశ్వరరావు, పామర్తి పద్మ విజయ, చినముత్తేవికి కొమ్ము అర్జునరావు కోలెంటిఎస్తేర్, మొవ్వకు గురిందపల్లి బాబురావు, మెరుగు మాల నాగలక్ష్మి, కాజకు రాయవరపు వెంకటేశ్వరరావు, వత్రపు ఈశ్వరి, నిడుమోలుకు ముత్యాల నాగరాజు, బి గోగులక్ష్మి, భట్లపెనుమర్రుకు వేముల నాగేశ్వరరావు, బోలెం శిరీష, పెడసెనగల్లుకు అయ్యంకినాగేంద్రరావు, పామర్తి ధనలక్ష్మి, కోసూరుకు గొరివర్తిశ్రీలత, చౌటపల్లి నాగరాజు, పెదముత్తేవి ఎస్. ఎల్. ఎస్. వి వి ఎస్ ఓరియంటల్. విద్యాలయం కు ఏ లక్ష్మణ దాస్, కె శిరీష రాణి ఎన్నికైనట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గుంటూరు సత్యప్రసాద్, వక్కలగడ్డ సోంప్రసాద్, ఎస్ శ్రీదేవి,టి.వి రమణి, సిహెచ్ అన్నపూర్ణమ్మ, సిహెచ్. ఎస్.కె.బి. సుబ్రహ్మణ్యం, కే శిరీష,బి నాగమణి, కే మాధవి తెలిపారు.

ఏకగ్రీవంగా పాఠశాల యాజమాన్య ఎన్నికలు

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల విద్యా శాఖ ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కంచికచర్లలో గురువారం జరిగిన తల్లిదండ్రుల సమా వేశంలో పాఠశాల యాజమాన్య కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాఠశాల చైర్మన్ డి.గురుస్వామి, వైస్ చైర్మన్గా జి.తిరుపతమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హెచ్.ఎం పి.సుబ్బా రెడ్డి,మరియు సిబ్బంది పాల్గొన్నారు.

సజావుగా విద్యాకమిటీ చైర్మన్ ఎన్నికలు

విశాలాంధ్ర-వీరులపాడు: మండల లోని అన్ని గ్రామాల పాఠశాలల విద్యాకమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు సజావుగా జరిగినట్లు మండల ఎంఈఓ కెన్నడీ గురువారం తెలిపారు. మొత్తం 42 పాఠశాలలకు గాను ఎన్నికలు నిర్వహించగా జుజ్జూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ ఎన్నికలు వాయిదా పడ్డాయని కెన్నడి తెలిపారు.

ప్రశాంతంగా పాఠశాల నిర్వహణ కమిటీ ఎన్నికలు

విశాలాంధ్ర-పెదన : ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్ ఎంసి) ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్టు విద్యాశాఖాధికారి-2 వై వి హరనాథ్ పేర్కొన్నారు. పెడన మండల, పట్టణ పరిధిలో 49 ప్రాథమిక పాఠశాలల్లో 7 ప్రాథమికోన్నతపాఠశాలల్లో 8 ఉన్నతపాఠశాలల్లో మొత్తం 64 పాఠశాలల్లో జరిగిన ఈ ఎన్నికల్లో ప్రాథమిక పాఠశాల నుండి తరగతికి ముగ్గురు చొప్పున 15 మందినీ, ప్రాథమికోన్నత పాఠశాల నుంచి తరగతికి ముగ్గురు చొప్పున 24 మందినీ, ఉన్నత పాఠశాల నుండి తరగతికి ముగ్గురు చొప్పున 15 మందినీ రోస్టర్ మరియు రిజర్వేషన్ ప్రకారం తల్లిదండ్రులను సభ్యులుగా ఎన్నుకున్నారు.

సజావుగా స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు సజావుగా జరిగాయని మండల విద్యాశాఖ అధికారి 1, బొడ్డు శ్రీనివాస్, మరో విద్యాశాఖ అధికారి సురేష్ లు ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. ఎంఈఓలు మాట్లాడుతూ మండలంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలు 5, అప్పర్ ప్రైమరీ పాఠశాలలు 4, ప్రాథమిక పాఠశాలు 24 ఉన్నాయని వాటన్నిటికీ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు నిర్వహించి ప్రమాణ స్వీకారం చేయించామని అన్నారు. యలమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రావెళ్ల వరుణ కుమార్ అధ్యక్షతన ఆ పాఠశాల కమిటీ చైర్మన్ కంభం కవిత, వైస్ చైర్మన్ కేశన శివ నాగబాబు లతో ప్రమాణ స్వీకారం చేయించినట్లు ఆయన వివరించారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలి : జెడ్పీ సీఈవో

విశాలాంధ్ర-చల్లపల్లి, : గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై సర్పంచ్లు, కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లాపరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి పి.ఆనందబాబు సూచించారు. చల్లపల్లి వెలుగు కార్యాలయంలో సర్పంచ్లు, కార్యదర్శులకు మూడు రోజుల శిక్షణా కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఈవో మాట్లాడుతూ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామీణాభివృద్ధిశాఖపై ప్రత్యేక దృష్టిసారించారన్నారు. సురక్షిత తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ వంటి ముఖ్యమైన అంశాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలని తెలిపారు. సర్పంచ్లు పంచాయతీరాజ్ చట్టాన్ని పూర్తిగా అధ్యయనం చేయాలన్నారు. సర్పంచ్ల అధికారాలు, విధులను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీవో ఐ.జ్యోతిర్మయి, ఇన్చార్జి ఎంపీడీవో బూరేపల్లి అశోక్ కుమార్ , సర్పంచ్లు పైడిపాముల కృష్ణకుమారి, కొల్లూరి కోటేశ్వరరావు, డొక్కు నాగేశ్వరరావు, యార్లగడ్డ హేమాంజనేయ ప్రసాద్, వల్లూరి ఉమా, కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విద్యారంగ సంక్షోభానికి కారణంగా మారిన పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ యూటీఎఫ్ ఉపాధ్యాయసంఘం నాయకులు అధికారులకు వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా జీవో నెం.117ను రద్దు చేయాలని, 5వ తరగతి వరకు ప్రాథమిక పాఠశాలల్లో కొనసాగించాలని, కిలోమీటరుకు మించిన దూరం ఉన్న పాఠశాల విద్యార్థులకు ఉచిత రవాణా సదుపాయం కల్పించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఒకే సిలబస్ విధానం అవలంభించాలనే పలు డిమాండ్లను ఈ సందర్భంగా వారు తమ వినతిపత్రంలో పేర్కొంటూ తహశీల్దారు లక్ష్మీకల్యాణికి వినతి అందజేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండలశాఖ అధ్యక్షురాలు కె.చైతన్య, జిల్లా కార్యదర్శి బీసిహెచ్.సూర్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యుడు పి.రామకృష్ణారెడ్డి, నాయకులు రాజశేఖర్, వెంకటేశ్వర రావు, రవి, రాంబాబు, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇసుక

విశాలాంధ్ర-నందిగామ: విధి నిర్వహణలో అలసత్వం వహించ కుండా నిబంధనలకు అనుగుణంగా అర్హులైన వారికి ఇసుకను అందజేయాలని అధికారులకు తహశీల్దార్ ఎన్ సురేష్ బాబు, ఎంపీడీవో విశ్వనాథ తెలిపారు. పల్లగిరి ఇసుక స్టాక్ పాయింట్ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించిన అనంతరం తాసిల్దార్, ఎంపీడీవో స్టాక్ పాయింట్ పరిశీలించారు. అక్రమాలు జరిగితే చర్యలు తప్పవని తాసిల్దార్ ఎంపీడీవో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ వేణు కుమారి సచివాలయం సిబ్బంది పోలీసులు పాల్గొన్నారు.

హిందుస్థాన్ స్కౌట్ & గైడ్స్ నూతన అసిస్టెంట్ కమిషనర్గా వేగి త్రినాధ్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : హిందుస్థాన్ స్కౌట్ అండ్ గైడ్స్ నూతన అసిస్టెంట్ కమిషనర్ గా వేగి త్రినాధ్ను నియమించినట్లు చైర్మన్ రావి ముత్యాలరాజు తెలిపారు. గురువారం గాంధీనగర్ లోని హిందుస్థాన్ స్కౌట్ అండ్ గైడ్స్ హెడ్ కోటర్ కమిషనర్ మానికొండ శ్రీధర్ కార్యాలయం నిర్వహించిన సమావేశం నిర్వహించారు. అనకాపల్లి నుండి వేగి త్రినాథ్ ను రాష్ట్ర హిందూస్తాన్ స్కౌట్ అండ్ గైడ్స్ నూతన అసిస్టెంట్ కమిషనర్ గా చైర్మన్ రావి ముత్యాలరాజు నియమించగా హిందుస్థాన్ స్కౌట్ అండ్ గైడ్స్ రాష్ట్ర చీఫ్ కమిషనర్ డి. రామ గంగాధర్,హెడ్ కోటర్ కమిషనర్ మానికొండ శ్రీధర్ లు వేగి శ్రీనాథ్కు నియామక పత్రాన్ని ఇచ్చి నిధులు నిర్వర్తించమని ఆదేశించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

విశాలాంధ్ర-విజయవాడ: మొగల్రాజపురం సెక్షన్, మహాత్మా గాంధీ ఇండోర్ విద్యుత్ ఉపకేంద్రం, 11కేవీ జమ్మి చెట్టు ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతులు, నిర్వహణ శుక్రవారం ఉదయం 8 నుంచి 10:30గంటల వరకూ వివిధ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఏపీసీపీడీసీఎల్ విజయవాడ టౌన్ కార్యనిర్వాహక ఇంజనీరు బీవీ సుధాకర్ గురువారం తెలిపారు. కారం మిల్లు రోడ్, బాడవ పేట కొంత ఏరియా, జాన్ స్ట్రీట్, జక్రయ్య వీధి, ఎల్లాటి ఆంజనేయులు వీధి, కార్వే ఆఫీస్ ఏరియా, స్టేడియం వాటర్ ట్యాంక్ రోడ్డు, వీఎంసీ వాటర్ వర్క్స్, బందరు రోడ్, వరమహాలక్ష్మి రోడ్, తెంటు గౌరయ్య వీధి, తుర్లపాటి కుటుంబరావు వీధి, రుక్మిణి రైస్ మిల్ రోడ్, ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం తదితర ప్రాంతాలు ఉన్నాయని పేర్కొన్నారు.

మార్కులలిస్టు పోయినది

వీరులపాడు మండలం, కొణతాలపల్లి గ్రామానికి చెందిన **షేక్ అన్వర్ ఫాష** తండ్రి **సత్తార్ సాహెబ్**కు చెందిన పదవ తరగతి మార్కులు లిస్ట్ రూల్ నెంబర్ Pc12/11186/092927/89/2019/20 పోయినది. **హాల్ టికెట్ నెంబర్ 2012127089** కొణతాల పల్లి గ్రామము నుండి వీరులపాడు మండల రెవెన్యూ కార్యాలయా నికి వెళ్తుండగా మార్గ మధ్యంలో పడిపోయి నది. కావున ఎవరికైనా దొరికినచో ఈ క్రింది ఫోన్ నెంబర్కు తెలియపరచగలరు.

సెల్ నెంబర్ **8919411407**

అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ వారి కోర్టు నందిగామ

దావా నెంబర్ 20/2021

Bitween :
Devavarapu Suryanarayana -వాది
1.Gollapudi Ramatarakam. 1
2.Gollapudi Rajesh
s/o Late Apparao 2, H no 1-23, Satyannarayanapuram Vijayawada -- ప్రతివాదులు
3.Bodepati Chaitanya D/o Apparao -3, H no 1-23 Satyannarayanapuram, Vijayawada.

పై నెంబర్ గల దావాలో **2,3** ప్రతి వాదులకు పై కోర్టువారు సమన్లు పంపినను తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున పైకోర్టు వారి ఉత్తర్వుల మేరకు సదరు పై దావాలో **2,3** ప్రతివాదులు హాజరు నిమిత్తం ది.**23-08-2024** వాయిదా అయి ఉన్నది. కావున వాయిదా రోజున **2, 3** ప్రతివాదులు పై కోర్టువారి ఎదుట ఉదయం 10.30 గంటలకు హాజరు కాగలరనియులేని యెడల మీ పరోక్షమున సదరు దావ విచారించబ డునని ఇందు మూలముగా తెలియజేయుటమైనది.

వాయిదా : **23-08-2024**

మన్నెం నారాయణరావు, అడ్వకేట్ నోటరీ
9490952102
నందిగామ : 09-08-2024

ఆర్ఆర్ఆర్ కేంద్రం, గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ను పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర నగర పర్యటనలో భాగంగా అజిత్సింగ్ నగర్లోని త్రిపుల్ ఆర్ విజ్ఞాన కేంద్రం, గార్బేజ్ ట్రాన్ఫ్ఫర్ స్టేషన్(ఎక్సెల్ ప్లాంట్) గురువారం పరిశీలించారు. తొలత త్రిపుల్ ఆర్ విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించి అందులో ఉన్న వ్యర్థ పదార్థాల నిర్వహణ సెంటర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్లో జరిగే వ్యర్థపదార్థాల నిర్వహణ, వ్యర్థల నుండి ఉపయోగపడే వస్తువుల తయారీని పరిశీలించారు. ఈ పర్యటనలో నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ కేవీ. సత్యవతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, వెంకటేశ్వరరెడ్డి, ఏఎస్ఎన్. ప్రసాద్, హార్టికల్చర్ డీడీ రామ్మోహన్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ విజయవాడ 7వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టు

I.A.No.341/2023 in
A.S.No.186/2017

బిట్వీన్ :
శీలంశెట్టి చంద్రశేఖర్ - పిటీషనర్/Appellant
And
ఆరెపల్లి రామకోటేశ్వరరావు (లేటు)
మరియు ఇతరులు - ప్రతివాది

To,
R-4: Arepalli Veera Swamy, S/o. Late Chennakesavulu, R/o. D.No.13-49, Gowda Bazar, Nunna.
R-5: Rajulapati Siva Nagendra Babu, S/o. Late Venkateswara Rao, D.No. 13-36, Near CPI Office, Nunna.

పై నెంబర్ దావాలోని పై పిటీషన్లో రెస్పాండెంట్ నెం.**4** మరియు **5** వారలకు నోటీసు నిమిత్తం **ది.19-8-2024** తేదీన వాయిదా వేసినారు. గాన సదరు తేదీన మీరు పై కోర్టులో స్వయంగాగాని, ప్లీడర్ద్వారా గాని హాజరై తగిన ఆక్షేపణలు తెలుపుకోనని యెడల మీ పరోక్షమందు తీర్మానింపగలరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(By Order)

K. Sanjeev, Advocate, Vijayawada

మహారాజశ్రీ విజయవాడ 7వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టు

I.A.No.342/2023 in
A.S.No.186/2017

బిట్వీన్ :
శీలంశెట్టి చంద్రశేఖర్ - పిటీషనర్/Appellant
And
ఆరెపల్లి రామకోటేశ్వరరావు (లేటు)
మరియు ఇతరులు - రెస్పాండెంట్స్

To,
R-4: Arepalli Veera Swamy, S/o. Late Chennakesavulu, R/o. D.No.13-49, Gowda Bazar, Nunna.
R-5: Rajulapati Siva Nagendra Babu, S/o. Late Venkateswara Rao, D.No. 13-36, Near CPI Office, Nunna.

పై నెంబర్ దావాలోని పై పిటీషన్లో రెస్పాండెంట్ నెం.**4** మరియు **5** వారలకు నోటీసు నిమిత్తం **ది.19-8-2024** తేదీన వాయిదా వేసినారు. గాన సదరు తేదీన మీరు పై కోర్టులో స్వయంగాగాని, ప్లీడర్ద్వారా గాని హాజరై తగిన ఆక్షేపణలు తెలుపుకోనని యెడల మీ పరోక్షమందు తీర్మానింపగలరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(By Order)

K. Sanjeev, Advocate, Vijayawada

నేడు ఆదివాసి హక్కుల పరిరక్షణ జాతీయ సదస్సు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా అడవులను రక్షించుకుందాం పర్యావరణాన్ని కాపాడుకుంటూ ఆదివాసీ హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 9,10(నేటి నుండి 2 రోజులు) తేదీలలో ఆదివాసీ హక్కుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అఖిల భారత సదస్సు నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది నంబూరి శ్రీమన్నారాయణ పిలుపు నిచ్చారు. గురువారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో

సదస్సు పోస్టర్ నాయకులు విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి తీర్మానం 49 బై 214 ప్రకారం ఆదివాసిలను అడవులను పర్యావరణాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. విప్లవ రచయితల సంఘం అధ్యక్షులు అరసవల్లి కృష్ణ మాట్లాడుతూ హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 9,10 తేదీల్లో జరిగే జాతీయ సదస్సులో ఆదివాసి ఉద్యమ కార్యకర్త ప్రొఫెసర్ బాబురావు,తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క, సీపీఐ జాతీయ నాయకులు ఏ.రాజా,సరవరం సుధాకర్ రెడ్డి, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ లక్ష్మణ్,చిలుకా చంద్రశేఖర్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని అన్నారు. జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి జాతీయ సదస్సును ప్రారంభిస్తారని ప్రజలు ప్రజాస్వామికవాదులు సదస్సును జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య మహిళా సంఘం నాయకురాలు రాధా పి.కే.ఎస్ రాష్ట్ర నాయకులు బి.కొండారెడి, కృష్ణ పరాక్రమ సింహరాశి నాయకులు విగ్నేష్ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

దేశ సమైఖ్యత సమగ్రతను దెబ్బతీసేలా మోడీ పాలన : చింతామోహన్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : దేశ సమైఖ్యత సమగ్రతను దెబ్బతీసే విధంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పాలన చేస్తుందని ఇదే విధంగా కొనసాగితే బంగ్లాదేశ్ పరిమాణాలు మన దేశంలో కుడా వచ్చే ప్రమాదం ఉందని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ హెచ్చరించారు. గురువారం విజయవాడ

ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు నుండి క్రిమిలేయర్ తొలుత అమలు చేయాలి అని డిమాండ్ చేశారు. ఎపి లో మరో వ్యక్తి ఐదేళ్ల అధికారంలో ఉండి వేల. కోట్లు దోచుకున్నారు ఇప్పుడు వంద కోట్లు తన వ్యక్తిగత భద్రత కోసం కోర్టు కు వెళ్లడం కరెక్ట్ కాదు ఖర్చు అయనే పెట్టుకోలేరా అని ప్రశ్నించారు.

పాలఉత్పత్తిదారుల సంక్షేమమే కృష్ణామిల్క్ ధ్యేయం

విశాలాంధ్ర-బంటుమిల్లి :- పాలఉత్పత్తిదారుల అభివృద్ధి, సంక్షేమానికి కృష్ణామిల్క్ యూనియన్ అధ్యక్షులు చలసాని ఆంజనేయులు అహర్నిశలు కృషిచేస్తున్నారని గుడ్లవల్లేరు పాలశీతలీకరణ కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ అన్నారు. బంటుమిల్లి మండల

పరిధిలోని రామవరపుమోడి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం నందు కృష్ణా మిల్క్ యూనియన్ వారి బోనస్ పంపిణీ ఆ సంఘ అధ్యక్షులు గూడవల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమం లో గుడ్లవల్లేరు పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ పాల్గొని 49 మంది పాల ఉత్పత్తిదారుల కు రూ. 67,924 బోనస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ చొప్పకట్ల వరప్రసాద్, కార్యదర్శి గూడవల్లి ఆదిశేషు పాల్గొన్నారు.

సర్పంచులు, కార్యదర్శులుకు శిక్షణ

విశాలాంధ్ర-కూచిపూడి: గ్రామ పంచాయతీల నిర్వహణపై సర్పంచులు, కార్యదర్శులుకు మూడు రోజులు పార్టీ నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ఎం.డి.ఓ జి. చంద్రశేఖర్ ప్రారంభించారు. మొవ్వ మండల పరిషత్ కార్యాలయ సభ మందిరంలో నిర్వహించిన ఈ శిక్షణ

తరగతులకు 21 గ్రామాలకు చెందిన కార్యదర్శులు పాల్గొనగా స్వల్ప సంఖ్యలో సర్పంచులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ గ్రేడ్ వన్ కార్యదర్శులు ఏ డి వి ఎల్ ప్రసాద్ (కాజ, పెదపూడి), ఎం. ఎస్.ఎస్. మూర్తి (కోసూరు, మంత్రిపాలెం, నిడుమోలు), కళ్ళేపల్లి సోమేశ్వరరావు (మొవ్వ), ఇస్లావత్ భవాని (కూచిపూడి), దేగల ఝాన్సీ లక్ష్మి (భట్ల పెనుమర్రు), వక్కలగడ్డ నరసింహారావు (అయ్యంకి), గ్రేడ్ త్రీ కార్యదర్శి వి భార్గవి (పెదసనగల్లు) లతోపాటు మైనర్ పంచాయతీ కార్యదర్శులు (గ్రేడ్ 5) పాల్గొన్నారు.

జీఓ 117 రద్దు చేయాలి

ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి డి విద్యాసాగర్

విశాలాంధ్ర-గన్నవరం : సీఎం చంద్రబాబునాయుడు ఉపాధ్యాయులకి ఇచ్చిన హామీ జీఓ 117 రద్దు చేయాలని ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి దేవరపల్లి విద్యాసాగర్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వస్తే స్కూళ్ళు 3, 4, 5 తరగతులను హైస్కూల్లో కలపకుండా ఉండే జీఓ 117ను ఎత్తేస్తామని నారా లోకేష్ బహిరంగ లేఖ ద్వారా ఉపాధ్యాయుల వర్గానికి ఫిబ్రవరిలో ఇచ్చిన ఈ వాగ్దానం నిలబెట్టుకోవాలి అని అన్నారు. పని సర్దుబాటు పేరుతో పదిమంది లోపు విద్యార్థులు గల ప్రాథమిక పాఠశాలలను మూసివేయాలని పాఠశాల విద్యాశాఖ ఆలోచించడం మంచిది కాదని వెంటనే ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, 2022-23, 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరానికి రావాల్సిన స్కూల్ గ్రాంట్స్, స్కూల్ కాంప్లెక్స్ గ్రాంట్స్, ఎఆర్‌సి గ్రాంట్స్ విడుదల చేయాలని రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు పని సర్దుబాటు ముందు స్కూల్ అసిస్టెంట్లను హెచ్ఎంలుగా, సెకండరీ ఉపాధ్యాయులను స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించిన తర్వాతనే అని పని సర్దుబాటు చేయాలని కోరారు. మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎమ్.ఆనంద్ కుమార్, ఆర్ ఆనంద్ కుమార్, సిహెచ్ కృష్ణారావు,జిల్లా ఉపాధ్యక్షులు బి .శ్రీధర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు డి సురేష్ పాల్గొన్నారు

విస్సన్నపేట విద్యార్థికి నీట్ ప్రవేశం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటకు చెందిన విద్యార్థి ప్రతిభతో కేంద్రప్రభుత్వ విద్యాసంస్థ అయిన నిట్‌లో ప్రవేశం పొందారు. విస్సన్నపేట సర్పంచి సాధుపాటి నాగమల్లేశ్వరి, కోటేశ్వరరావు దంపతుల కుమారుడు యుగంధర్ నిట్ ప్రవేశపరీక్షకు హాజరవ్వగా, 91శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్మీడియట్‌లో 881 మార్కుల శాతం కలిసి రావటంతో యుగంధర్‌కు తాడేపల్లిగూడెం నిట్ కళాశాలలో ప్రవేశం లభించినట్లు సర్పంచి నాగమల్లేశ్వరి తెలిపారు. గిరిజన కుటుంబానికి చెందిన తమ కుమారుడు ఉన్నత విద్యావకాశం పొందటం గర్వకారణంగా భావిస్తున్నట్లు ఆమె ఈ సందర్భంగా తెలిపారు.

పంట సాగు వివరాలను నమోదు చేసుకోండి : ఏవో మురళీకృష్ణ

విశాలాంధ్ర-ఘంటసాల: రైతు పంట సాగు వివరాలను ఈ-పంటలో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కే మురళీకృష్ణ గురువారం రైతులకు సూచించారు. మండల పరిధిలోని బొల్లపాడు గ్రామంలో ఈ పంట

నమోదును ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు ఖరీఫ్ 2024 పంట కాలంలో సాగుచేసిన పంట యొక్క పూర్తి వివరాలను పంట రకం తో సహా రైతు వివరాలను రైతు సేవ కేంద్రం సిబ్బంది ద్వారా ఈ పంట నమోదు చేసుకోవాలన్నారు. ధాన్యం సేకరణ, అకాల వర్షాలు, కరువు వల్ల పంటకు నష్టం వాటిని సందర్భంలో ఇన్పుట్ సబ్సిడీ, పంటల భీమా, పంట రుణాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు, రాయితీ తదితర అవసరాలను ఈ- పంటను ప్రామాణికంగా పరిగణించడం జరుగుతుందన్నారు. కావున రైతులు నాట్లు వేసిన అనంతరం ఆయా రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకు లను సంప్రదించి ఈ- పంట నమోదు చేసుకోవాలని, మండలంలోని 13 రైతు సేవా కేంద్రాల్లో ఈ- పంట సాగు వివరాలను నమోదు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు వీ ఏ ఏ దిలీప్ రైతులు రావెలపల్లి సురేష్, గొర్రెపాటి రత్నగిరిరావు, పాల్గొనడం జరిగింది....

జీఓ 117ను రద్దు చేయాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: ప్రభుత్వ పాఠశాలల ఉనికికి ముప్పుగా మారనున్న జీవో నెం.117ను రద్దు చేయాలని ఏఐటీయూసీ నాయకుడు మర్సకట్ల త్యాగరాజు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న 3వ తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులను ఉన్నత పాఠశాలలకు పంపి, ఇప్పుడు విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందనే నెపంతో బడులను మూసివేయటం తగదన్నారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉపయుక్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలను కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండల పరిధిలోని వేమవరం పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘంలో కృష్ణా మిల్క్ యూనియన్ వారి బోనస్ పంపిణీ కార్యక్రమము ఆ సంఘ అధ్యక్షులు అబ్దుల్ బషీర్

గారి అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమం లో గుడ్లవల్లేరు పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ పాల్గొని పాల ఉత్పత్తిదారుల కు రూ.61,110 బోనస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తోట సత్యనారాయణ మాట్లాడుతూ సంస్థ చైర్మన్ చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో కృష్ణా మిల్క్ యూనియన్ మరింత అభివృద్ధి పథంలో నడుస్తుందని దానిలో భాగంగా 2024-25కి మొదటి విడత ఏప్రియల్ నుండి జూలై వరకు 4 మాసములకు 10% బోనస్ గా గుడ్లవల్లేరు పాల శీతలీకరణ కేంద్రము పరిధిలో రూ.54,00,000ను,కృష్ణా మిల్క్ యూనియన్ ఆధ్వర్యంలో 13 కోట్ల రూపాయలను పాల ఉత్పత్తి దారులకు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బసవరాజు వేతన కార్యదర్శి కృష్ణారావు, మరియు పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు..

వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే తంగిరాల

విశాలాంధ్ర-వీరులపాడు: దాచవరంలో వాటర్ ప్లాంట్ ని గురువారం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. దాచవరం గ్రామస్థులకు నాణ్యమైన మంచినీటి ని

అందించాలన్న ఉద్దేశ్యం తో మల్నీడు పిచ్చయ్య జ్ఞాపకార్థం మల్నీడు శ్రీనివాసరావు 4 లక్షల రూపాయలు వెచ్చించి తన స్వగ్రామమైన దాచవరం గ్రామంలో వాటర్ ప్లాంట్ ని నిర్మించటం అభినందనీయమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొండ్రగుంట శ్రీనివాస్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు తోట రవి, తదితరులు పాల్గొన్నారు.

ఉధృతంగా వైరా కట్టలేరు

విశాలాంధ్ర-వీరులపాడు: ఎగువ నుండి వస్తున్న వరదతో వైరా కట్టలేరు పొంగిపొర్లుతుంది. గురువారం వీరులపాడు-పల్లంపల్లి గ్రామాల మధ్య రహదారిపై వరదనీరు చేరటంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. వీరులపాడులో కట్టలేరు లో వరద నీరు పొంగిపొర్లటంతో సుమారు 50 ఎకరాలలో పంటపొలాలు నీట మునిగాయి. దొడ్డదేవరపాడు కజ్వే పై వరదనీరు ఉధృతంగా ప్రవహించటంతో దొడ్డదేవరపాడు, వి.అన్నవరం గ్రామాలతో మండలంలోని మిగిలిన గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

ప్రశాంతంగా పాఠశాల కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల అభివృద్ధి దృష్ట్యా తల్లిదండ్రులకు యాజమాన్య కమిటీ ఎన్నికలు నిర్వహించింది.గురువారం మండల పరిధిలోని అన్ని పాఠశాలల్లో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో భాగంగా శేరికల్వపూడి యం.పి.యు.పి.పాఠశాల చైర్మన్ గా యం. లక్ష్మీ రజిత, వైస్ చైర్మన్ గా కె.సుజాత లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రధానోపాధ్యాయులు జి.రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఉపాధ్యాయులు ఎన్. లక్ష్మీ కుమారి, బి. స్వర్ణకుమారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎస్.ఎం.సి కమిటీ ఎన్నికలు

విశాలాంధ్ర-పమిడిముక్కల: ఎస్.ఎం.సి. విద్యా కమిటీ ఎన్నికలు మండలం లోని యాభైతొమ్మిది పాఠశాల లో ప్రశాంతంగా జరిగినట్లు మండల విద్యాశాఖాధికారి ఐ.పద్మా రాణి తెలిపారు. గురువారం మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల మొత్తం యాభైతొమ్మిది పాఠశాలలకు చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎన్నిక ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులచే ప్రధానోపాధ్యాయులు ప్రమాణ స్వీకారం చేయించారు.

ఏకగ్రీవంగా 29 పాఠశాలలు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : మండలంలోని 33 పాఠశాల.లకు విద్యాకమిటీలను గురువారంఎన్నుకున్నారు. 29 పాఠశాలలకు ఏకగ్రీవంగా కమిటీలు ఏర్పారుసుకోగా 4. పాఠశాల లకు ఎన్నికలు జరిగాయి. 29 పాఠశాల లకు ఏకగ్రీవంగా కమిటీ లు ఏర్పాదాయని మండల విద్యాధికారి. రవీంద్ర నాయక్ తెలిపారు. విద్యాకమిటీల్లో టీడీపీ హవా కొనసాగింది .అన్ని పాఠశాల ల్లో టీడీపీ కీ చెందిన వారే చర్మాన్లుగా ఎన్నుకున్నారు.

యువ పారిశ్రామిక వేత్తలకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహం : వీసీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కృష్ణా విశ్వవిద్యాలయం లో కొత్తగా స్టార్టప్ కంపెనీలు స్థాపించేందుకు ముందుకు వచ్చే యువ పారిశ్రామికవేత్తలకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని కృష్ణా

యూనివర్సిటీ ఉపకులపతి ఆర్ శ్రీనివాస రావు గురువారం పేర్కొన్నారు. గణపతి మైనేని ని కృష్ణా విశ్వవిద్యాలయం అధికారులు సత్కరించారు. ఇన్డోయుఎస్ ప్రైవేట్, పబ్లిక్ పార్టనర్ షిప్ అనే అంశంపై ఆయన మాట్లాడారు. ఇంజనీరింగ్, రసాయన శాస్త్ర విభాగం విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఇంజనీరింగ్ కళాశాల సిబ్బందిని అభినందించారు. రెక్టార్ ఎంవి. బసవేశ్వరావు మాట్లాడుతూ న్యూక్లియర్ ఎనర్జీ ఉత్పత్తిలో మనం ఎక్కడ ఉన్నాం అనే ప్రశ్నకు ఇలాంటి కార్యక్రమాల ద్వారా తెలుసుకోవచ్చన్నారు. రిజిస్ట్రార్ కె. శోభన్ బాబు మాట్లాడుతూ ఆయా రంగాల్లో నిపుణులైన వ్యక్తుల ఉపన్యాసాల ద్వారా భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చన్నారు. వర్జీనియా టెక్ ఇండియా న్యూక్లియర్ ఎనర్జీ కంపెనీ సీఈఓ గణపతి మైనేని మాట్లాడుతూ మన దేశంలో ఎంతో విలువైన ఖనిజ సంపద ఉన్నా అంతకంటే విలువైన గాలి, నీరు లాంటి ప్రకృతి వనరులు కలుషితమౌతుండటం ఆందోళన కలిగించే అంశం అన్నారు. దీనికి అయ్యే వ్యయం చాలా తక్కువని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్. సుందరకృష్ణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. విజయకుమారి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దక్షిణ భారతదేశానికి గోల్డ్ హబ్‌గా మంగళగిరి

- చేనేత కళాకారుల ఆదాయం పెరిగేలా కార్యాచరణ
- మంత్రి నారా లోకేష్

విశాలాంధ్ర-మంగళగిరి : పద్మశాలీయ బహూత్తమ సంఘం చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు అన్నివర్గాలకు ఆదర్శనీయంగా నిలుస్తున్నాయని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. మంగళగిరి నాంచారమ్మ చెరువు ప్రాంగణంలో పద్మశాలి బహూత్తమ సంఘం ఆధ్వర్యాన నూతనంగా నిర్మించిన కల్యాణ మండపాన్ని మంత్రి లోకేష్ గురువారం ప్రారంభించారు. శ్రీ భద్రావతి సమేత భావనారుషి స్వామి ఆలయ ప్రాంగణానికి చేరుకున్న లోకేష్, బ్రాహ్మణి దంపతులకు బహూత్తమ సంఘం పెద్దలు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ భద్రావతి సమేత భావనారుషి స్వామి ఆలయాన్ని దర్శించుకొని లోకేష్, బ్రాహ్మణి దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బ్రాహ్మణి దంపతులకు సంఘ ఉపాధ్యక్షులు గుత్తి కొండ ధనుంజయ రావు, కోశాధికారి గంజి రవీంద్ర నాథ్, సహాయ కార్యదర్శి మునగపాటి వెంకటేశ్వరరావు, కొల్లి ప్రసాద్, దామర్ల మోహన్ సంఘం తరపున మెమోంటో అందజేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ పద్మశాలీయ బహూత్తమ సంఘం చేపట్టే కార్యక్రమాలకు తమవంతు సహాయ, సహకారాలు అందిస్తామని చెప్పారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. మంగళగిరి చేనేతలు తన ఆత్మ బంధువులని, ఎన్నికల్లో వారు తనపై చూపిన అభిమానం జీవితంలో మరువలేనని అన్నారు. మంగళగిరి చేనేతకు గత వైభవం కల్పించేందుకు అన్ని చర్యలు చేపడతానని చెప్పారు. చేనేత కార్మికుల ఆదాయం పెంచడానికి పైలెట్ ప్రాజెక్టుగా వీవర్స్ శాల ఏర్పాటు చేసి టాటా తనేరా కంపెనీతో మార్కెట్ లింకేజ్ చేశామని అన్నారు. చేనేతలో భాగస్వామ్యమైన అన్ని విభాగాల కార్మికులకు ఆదాయం పెరిగే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నామని, త్వరలోనే జీఎస్టీ సమస్య కూడా పరిష్కారం అవుతుందని అన్నారు. మంగళగిరిలో ఉన్న స్వర్ణకారులకి స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా మెరుగైన డిజైన్లు తయారు చేసే శిక్షణ ఇస్తామని చెప్పారు. దక్షిణ భారతదేశానికి గోల్డ్ హబ్‌గా మంగళగిరిని తీర్చిదిద్దడానికి సుమారుగా 25 ఎకరాల్లో ప్రత్యేక గోల్డ్ హబ్ ఏర్పాటుకు కసరత్తు ప్రారంభించామని లోకేష్ తెలిపారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతురావు ఆలయ అభివృద్ధి, చేనేత, స్వర్ణకారుల సంక్షేమం కోసం మంత్రి లోకేష్‌కు పలు సూచనలు చేశారు. జీఎస్టీపై కేంద్ర ప్రభుత్వంతో చర్చించడం, ఒకవేళ కేంద్రం ఒప్పుకోకపోతే జీఎస్టీ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల ఆయనకి కృతజ్ఞతలు తెలుపుతున్నానని మురుగుడు హనుమంతు రావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చిల్లపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

జిల్లా సంయుక్త కలెక్టర్ భార్గవ్ తేజ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పకడ్బంధీగా చేపట్టాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ అధికారులకు సూచించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో స్వాతంత్య్ర దినోత్సవ ఏర్పాట్లపై అధికారులతో జిల్లా సంయుక్త కలెక్టర్ భార్గవ్ తేజ, డీఆర్వో పెద్ది రోజాతో కలసి సమీక్ష నిర్వహించారు. సంబంధిత అధికారులు వారి శాఖల తరపున చేపడుతున్న ఏర్పాట్ల పురో గతిపై సమావేశంలో సంయుక్త కలెక్టర్ సమీక్షిం చి తగు సూచనలు జారీ చేశారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌ను కార్యక్ర మ నిర్వహణకు రెండు రోజుల ముందే సిద్దపరచాలన్నారు. విద్యార్థులు కూర్చునే గ్యాలరీ, ఆడియన్స్ గ్యాలరీ, మీడియా గ్యాలరీ చక్కగా ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్ వద్ద మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని డీఎంహెచ్‌ఓకు సూచించారు. అగ్రికల్చర్, హార్టికల్చర్, విద్యాశాఖ, వైద్య శాఖ, హౌసింగ్, రూరల్ వాటర్ సప్లయ్, డీఆర్‌డీఏ, మెప్మా, డీపీఓ, జడ్పీ సీఈఓ, జీఎంసీ, సివిల్ సప్లయిస్, ట్రాన్స్ పోర్ట్, స్త్రీ శిశు సంక్షేమం, అగ్నిమాపక శాఖల అధికారులు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ప్రదర్శించేందుకు శకటాలను అందంగా రూపుదిద్ది సిద్ధ పరచాలన్నారు. జిల్లా మంత్రి స్పీచ్ నోట్‌ను శుక్రవారం సాయంత్రం లోపు అందించాలని జిల్లా ముఖ్య ప్రణాళికా అధికారికి సూచించారు. కార్యక్రమ విజయవంతానికి అధికారులందరూ సమన్వయ ంతో కృషి చేయాలని సూచించారు. గుంటూరు ఆర్డీఓ పి.శ్రీకర్, డీఆర్‌డీఏ పీడీ హరిహర నాథ్, డీడీ సోషల్ వెల్ఫేర్ మధు సూధన రావు, డీటీసీ కరీం, పీడీ హౌసింగ్ వేణుగోపాల్, పీడీ డ్వామా ఉమాదేవి, డీఈఓ శైలజ, డీపీఓ శ్రీదేవి, డీఎస్‌ఓ కోమలి పద్మ, పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎస్ఎంసీ ఎన్నికలు-ఎంఈఓ

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం స్కూల్ మేనేజ్‌మెంట్ ఎన్నికలు ప్రశాం తంగా జరిగాయని మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి మీడియాకు తెలిపారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు 88 ఉన్నాయన్నారు. వీటిలో 86 పాఠశాలల్లో ఎస్ఎంసి ఎన్నికలు నిర్వహించామని ఎన్రోల్‌మెంట్ లేక-1, కోర్టు కేసులో 1ఉన్నందున ఎన్నికలు జరగలేదని తెలిపారు. ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ సభ్యులను ఆయన అభినందించారు.

ఇంటింటి చెత్త సేకరణ జరగాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం జరగాలని నగర కమిషనర్(ఎఫ్ఏసీ) ఎస్.హరికృష్ణ ప్రజారోగ్య అధికారులు, శానిటేషన్ కార్యదర్శులకు స్పష్టంచేశారు. స్థానిక బ్రాడిపేట, కోబాల్ట్ పేట, ఫాతిమాపురం, కృష్ణ నగర్ తదితర ప్రాంతాల్లో గురువారం కమిషనర్ పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిష నర్ మాట్లాడుతూ ప్రతి రోజు వార్డ్ సచివాలయాల వారీగా ఇంటింటి చెత్త సేకరణ జరిగేలా శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, కార్యదర్శులు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలన్నారు. కార్మికులు, కార్యదర్శులు నిర్దేశిత సమయ పాలన పాటించాలన్నారు. మధ్యాహ్నం సమయంలో జరిగే గ్యాంగ్ వర్క్‌లో ప్రధానంగా అంతర్గత డ్రైన్లు శుభ్రం చేయాలన్నారు. ఖాళీ స్థల యజమానులకు నోటీసులు జారీ చేసి, తమ స్థలాలను శుభ్రం చేసుకోవాలని తెలియచేయాలన్నారు. పర్యటనలో ఎంహెచ్‌ఓ మధు సూదన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు అంగడి బాబు, సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

51 కేంద్రాలలో రక్తదాన శిబిరాలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సెంట్రల్ జీఎస్టీ గుంటూరు కమిషన రేట్, తిరుపతి కమిషనరేట్, కస్టమ్స్ కమిషనరేట్ పరిధిలోని 51 కేంద్రా లలో ఆ శాఖ కమీషనర్ సాధు నరసిం హారెడ్డి మార్గ దర్శకత్వంలో తల సేమియా రోగుల కోసం గురువారం దాదాపు ఆంధ్రప్రదేశ్ అంతటా మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాలను జీఎస్టీ, కస్టమ్స్ శాఖ చీఫ్ కమిషనర్ సంజయ్ రాధి వర్చువల్ విధానంలో గుంటూరు జీఎస్టీ భవనంలో గురువారం ఘనంగా ప్రారంభించారు. సాధు నరసింహారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అధికార పరిధిలో జీఎస్టీ డిపార్ట్‌మెంట్‌లో నిర్వహించిన మొట్టమొదటి, అతిపెద్ద మెగా రక్తదాన శిబిరం ఇదేనన్నారు. ఇదే ఈవెంట్ గత సంవత్సరం 1412 యూనిట్ల రక్త సేకరణను అధిగమించి అంతర్జాతీయ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, జీనియస్ బుక్ రికార్డ్స్‌లోకి ప్రవేశించి దన్నారు. మొత్తం 4059 మంది స్వచ్ఛందంగా ముం దుకు వచ్చి రక్తదానం చేశారు. వారందరికీ కమీషనర్ ప్రశంసలతో సర్టిఫికెట్లు అందజేశారు. శిబిరంలో అదనపు కమిషనర్లు ప్రశాంత్ కుమార్, రామకృష్ణ రాజు అసిస్టెంట్ కమిషనర్లు కళ్యాణ్ చక్రవర్తి, నాగరాజు సూపరింటెండెంట్లు జీఎస్టీ కస్టమ్స్ ఉద్యోగులతో పాటు, సహాయక సిబ్బంది పాల్గొని రక్తదానం చేశారు.

భారీ వర్షాలకు ఒరిగిన విద్యుత్ స్తంభాలు

విశాలాంధ్ర-తుళ్లూరు : కురుస్తున్న వర్షాలతో విద్యుత్ స్తంభాలు ఒరుగుతున్నాయి. మండల పరిధిలోని దొండపాడు టిడ్కో గృహ సముదాయాల దగ్గర నుంచి తుళ్లూరు టిడ్కో గృహ సముదాయాల వద్దకు విద్యుత్ అధికారులు స్తంభాలు వేసి విద్యుత్ సరఫరా చేస్తున్నారు. రోజుల తరబడి కురుస్తున్న వర్షాలతో స్తంభాలు పడిపోవడం, ఒరగడం జరుగుతోంది. విద్యుత్ శాఖాధికారులు సమస్యపై దృష్టి సారించాలని టిడ్కో గృహ లబ్ధిదారులు కోరుతున్నారు.

రోడ్లపై వర్షం నీరు : రోజుల తరబడి కురుస్తున్న వర్షాలతో రోడ్లపైకి నీరు చేరుతోంది. రాజధానిలోని సీడ్ యాక్సెస్ రోడ్డుకు అనుసంధానంగా నిర్మించిన కనెక్టివిటీ రోడ్లపై నీరు ప్రవహిస్తోంది. తుళ్లూరు నుంచి అబ్బరాజుపాలెం వెళ్లే రోడ్డుపై నీరు నిలిచిపోవడంతో రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది.

అవయవ దాతల సత్కారానికి అభినందనలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : బ్రెయిన్ డెత్ సంభవించిన అవయవ దాతల కిడ్నీ, లివర్, ఊపిరితిత్తులు, గుండె లాంటి అవయవాల మార్పిడితో వేలాది మందికి పునర్జన్మను అందిస్తున్న అవయవ దాతలను, వారి కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించాలని, అవయవదాతల అంతిమ సంస్కారాన్ని అధికార లాంచనాలతో నిర్వహించాలని, అవయవ దాతల కుటుంబ సభ్యులకు రూ.10వేలు అందించాలని ఆదేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీఓ ఎంఎస్ నెంబర్-95ను జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి స్వాగతించారు. ఈ ఉత్తర్వులు ద్వారా అవయవ దాన కార్యక్రమం మరింత వేగవంతం అవుతుందని లక్ష్మణరెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ అవయవదాత ఫోటోతో వారు అందించిన అవయవాల వివరాలను పేర్కొంటూ పత్రికా ప్రకటన చేయాలని, అవయవదాతలకు స్ఫూర్తిని అందించే సందేశాన్ని ప్రచురింప చేయాలని పేర్కొ నడం అభినందనీయమని, ప్రపంచంలో స్వీడన్, అమెరికా, జపాన్ లాంటి దేశాలలో అవయవ దానాలు అత్యధికంగా జరుగుతుంటే భారతదేశంలో ప్రతి 10 లక్షల మందిలో ఒక్కరే శరీర దానాన్ని చేస్తున్నారని తెలిపారు. అవయవ దాత అంతిమ సంస్కారానికి ఆర్డిఓ స్థాయిపై అధికారి హాజరవ్వాలని, స్మశానం వరకు ఉచిత వాహనాన్ని ఏర్పాటు చేయాలని, కుటుంబ సభ్యులకు యోగ్యతపత్రం, మెమెంటోను అందించాలని ప్రభుత్వ ఉత్తర్వులో పేర్కొనడం హర్షనీయమని కొనియాడారు.

ఏఎన్‌యూ వీసీతో ఒంగోలు ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వీసీ భేటీ

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగా ర్జున విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫె సర్ కంచర్ల గంగాధర రావును గురువారం ఒంగోలులోని ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డీవీఆర్ మూర్తి మర్యాద పూర్వ కంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఆచార్య నాగార్జున యూనివర్సిటీకి మొన్నటి వరకు పీజీ కేంద్రంగా ఉండేది. ప్రస్తుతం యూనివర్సిటీగా మారడంతో అక్కడి వీసీ ప్రొఫెసర్ డీవీఆర్ మూర్తి కలిశారు. అనంతరం ప్రొఫెసర్ డీవీఆర్ మూర్తి వర్సిటీలోని జర్నలిజం విభాగాన్ని సందర్శించి విభాగంలో ఉన్న ఏఎన్‌యూ రేడియో, స్మార్ట్ క్లాస్ రూమ్‌లను పరిశీలించారు. విద్యార్థులతో, పరిశోధకులతో మాట్లాడి జర్నలిజం ఉద్యోగ భవిష్యత్తు గల కోర్స్ అని వారితో ముచ్చటించారు.

చంద్రబాబును విమర్శించే నైతిక హక్కు జగన్‌కు లేదు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల్లో కేవలం 13 శాతం మాత్రమే అమలు చేసి ప్రజలకు పంగనామాలు పెట్టిన జగన్‌కు, ఇచ్చిన మాట ప్రకారం హామీలు అమలు చేస్తున్న చంద్రబాబును విమర్శించే నైతిక హక్కు లేదని టీడీపీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ అన్నారు. స్థానిక అర్బన్ పార్టీ కార్యాలయంలో గురువారం ప్రభాకర్ విలేకరులతో మాట్లాడారు. జగన్‌ను రాష్ట్ర ప్రజలు మాత్రమే కాదని, ఆయన పార్టీ నేతలు కూడా వద్దనుకుంటున్నారన్నారు. ఓటమి నుంచి జగన్ రెడ్డి పాఠాలు నేర్చుకోవడం లేదన్నారు. జగన్ మానసిక స్థితి బాగోలేదని ఆయన చెల్లెలు చెప్పింది నిజమే అన్నట్లుగా జగన్ వ్యవహరిస్తున్నారని అన్నారు. జగన్ రెడ్డి తాను మళ్లీ సీఎం కుర్చీపైన కూర్చుంటానంటూ పగటి కలలు కంటున్నారని ఎద్దేవాచేశారు. జగన్ పులివెందుల ఎమ్మెల్యే మాత్రమేనని, ప్రతిపక్ష నేత కాదని స్పష్టం చేశారు. జగన్ రెడ్డి విలువలు, విశ్వసనీయత గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. వైసీపీ మునుగుతున్న నావ అని, ఇప్పుడు పూర్తిగా మునిగిపోయిందని అన్నారు.

గంజాయి నిర్మూలనగా పోలీసులు పనిచేయాలి

విశాలాంధ్ర-తెనాలి : ప్రజలకు గంజాయి ఇతర డ్రగ్స్ సరఫరా కాకుండా చూడాలని పోలీసులను ఉద్దేశించి గుంటూరు యస్పీ సతీష్‌కుమార్ అన్నారు. డిఎస్పీ జనార్ధనరావు, తాలూక యస్.ఐ. వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, సిబ్బందితో కలిసి తెనాలి మండలం సంగం జాగర్లమూడి డంపింగ్‌యార్డ్ వద్ద గంజాయి స్మగ్లర్స్ 7మందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. తెనాలి డిఎస్పీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్ మాట్లాడుతూ నిందితుల వద్ద నుండి 21.90కిలోల గంజాయి, 13 గ్రాముల బంగారు ఆభరణాలు, 3బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సమాజంలో శాంతిభద్రతలతోపాటు అశాంతి మానసిక క్షోభ నుండి గంజాయి బాధిత కుటుంబాలు విముక్తి పొందుతాయన్నారు. అనారోగ్య హేతువైన డ్రగ్స్ నిర్మూలనే లక్ష్యంగా పోలీసులు పనిచేస్తున్నారని, ప్రత్యేక టీంలతో కళాశాలలో విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇస్తున్నారని చెప్పారు. గంజాయి సరఫరా చేస్తున్న వారిని చాకచక్యంగా పట్టుకున్న పోలీసులను అభినందించారు. కార్యక్రమంలో తెనాలి డిఎస్పీ వెంకటేశ్వర్లు, 2టౌన్ సిఐ సుధాకర్, యస్ఈబి చలం, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి కామ్రేడ్ నాగిరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఎర్రజెండా ముద్దుబిడ్డ, పేదల పక్షపాతి, కడ వరకు కమ్యూనిస్టుగా నిలచిన ధన్యజీవి కామ్రేడ్ గుదిబండి నాగిరెడ్డి అని మాజీ పార్లమెంట్ సభ్యులు మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి కొనియాడారు. గుదిబండి నాగిరెడ్డి సంస్మరణ సభకు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి తండ్రి మోదుగుల పాపిరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, దేవగిరి రామలింగారెడ్డి, గుదిబండి వెంకటరెడ్డిలతో కలిసి వేణు గోపాల్‌రెడ్డి నాగిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ సినీనటుడు దివంగత కొంగర జగ్గయ్య చేతిలో శాసనసభ ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి పాలైనప్పటికీ జీవిత కాలమంతా కమ్యూనిస్టు సిద్ధాంతాల కోసం జనుల ఉద్ధరణ కోసం బడుగు జీవుల బాగు కోసం కృషి చేసిన మహనీయుడు గుదిబండి నాగిరెడ్డి అని అన్నారు. ఆయన ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపారని మోదుగుల పేర్కొన్నారు.

పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తాం

విశాలాంధ్ర-పెదకాకాని : మండల పరిధిలోని వెనిగండ్ల గ్రామ శ్రీ వేమన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికల్లో స్కూల్ చైర్మన్‌గా చాదరాజుపల్లి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ షేక్ దారియాబి, 24 మంది కమిటీ సభ్యులుగా ఎన్నిక య్యారు. కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన వెంకటేశ్వరరావు మాట్లా డుతూ రాబోయే రోజుల్లో పాఠశాల అభివృద్ధికి కమిటీ అందరం కలిసి అభివృద్ధిలో నడిపిస్తామని తెలిపారు. ఈ ఎన్నికకు సహకరిం చిన స్కూల్ విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులకు, స్కూల్ హెడ్ మాస్టర్ తిరుపతిరావుకు గ్రామం పెద్దలు కొండమడుగుల తిరుమల రెడ్డికు, షేక్ అల్లావుద్దీన్, ఏసోబు స్కూల్ కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.

మాదక ద్రవ్యాలపై ప్రజలకు అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్ధాలపై ప్రజలకు అవగాహన కల్పించటానికి నిర్దేశించిన కార్యక్రమాలను సంబంధిత శాఖలు సమన్వయంతో నిర్వహించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.బార్గవ్ తేజ తెలిపారు. కలెక్టరేట్‌లోని డీఆర్సీ సమావేశ మందిరంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భార్గవ్ తేజ జిల్లాలో నషా ముక్త్ భారత్ అభియాన్(ఎన్ఎంబీఏ)లో భాగంగా వికసిత్ భారత్ కా మంత్రా, భారత్ హెూ నషా సే స్వతంత్ర కార్యక్రమం నిర్వహణపై అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ భారతదేశాన్ని మాదక ద్రవ్య రహితంగా తీర్చిదిద్దటంలో భాగంగా గత నాలుగు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఐదవ సంవత్సరం లోను స్వాతంత్ర్య దినోత్సవం సంధర్భంగా వికసిత్ భారత్ కా మంత్రా, భారత్ హెూ నషా సే స్వతంత్ర థీమ్‌తో పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాల నిర్వహణపై కేంద్ర ప్రభుత్వం సూచనలతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో నిర్వహించటానికి ఆదేశాలు జారీ చేసిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో నిషేధిత మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించటం జరిగిందన్నారు. ఎన్ఎంబీఏ కార్యక్రమంలో భాగంగా ఆగష్టు 12వ తేదిన ఉదయం 9 గంటలకు మాదక ద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రజలతో ప్రతిజ్ఞ చేయించాలన్నారు. సమావేశం లో డీఎఫ్ఓ మహబూబ్ బాషా, డీఈఓ శైలజ, జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ సువార్త, సీపీఓ శేషశ్రీ, గుంటూరు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీటీకే రెడ్డి,డీఎంహెచ్‌పీఓ డెమో జయప్రసాద్, జీఎంసీ సూపరింటెండెంట్ డి.వేణుబాబు, పొన్నూరు మున్సిపల్ జేఏఓ జె.బాజిత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

రూ.3లక్షల గల పుస్తకాలు, బీరువాలను అందజేత

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్)ఆసుపత్రి రేడియాలజీ విభాగానికి రూ.3 లక్షల విలువ గల పుస్తకాలు, బీరువాలను డాక్టర్ అనంతలక్ష్మి ఇవ్వడం అభినందనీయమని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ కొనియాడారు. రేడియాలజీ విభాగం వైద్యులు రవిశంకర్ రెడ్డి జ్ఞాపకార్థం అదేవిధంగా రవిశంకర్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆమె సతీమణి డాక్టర్ అనంతలక్ష్మి రేడియాలజీ విభాగానికి 120 పుస్తకాలు, రెండు బీరువాలను గురువారం అందచేశారు. తొలుత డాక్టర్ కిరణ్ కుమార్ కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రేడియాలజీ విభాగం హెచ్ఓడి డాక్టర్ సాంబశివరావు, ప్రొఫెసర్ డాక్టర్ వి.విజేత, డాక్టర్ బి. జాని తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న బడి భోజనంను పరిశీలన

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : స్థానిక చౌత్రా సెంటర్‌లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం కార్యక్రమాన్ని గుంటూరు ఉప విద్యా శాఖాధికారి పి.వెంకటేశ్వర్లు పరిశీలించారు. అదేవిధంగా పాఠశాలలో జరుగు తున్న పాఠశాల యాజమాన్య కమిటీ నియామక ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతంగా పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నిక నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు ఎండీ ఖాసిం, ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు.

గుంటూరు నగరపాలక సంస్థ

'ఇ'-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

ఇ.టి.నెం.13/2024-25 తేది: 06-08-2024

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను "ఇ" ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ విధానము ద్వారా టెండర్లను రిజిష్టరు కాంట్రాక్టు దారుల నుండి టెండరు కోరబడుచున్నవి. ఇతర వివరములకు www.apeprocurement.gov.in (procurement market place) వద్ద చూడవచ్చును.

"ఇ" ప్రొక్యూర్‌మెంట్ టెండర్ 13/2024-25

మొత్తం పనుల సంఖ్య	- 03
అంచనా మొత్తం	- రూ.24,88,000/-
టెండరు బిడ్‌లు కనపడు తేది	- 06-08-2024 ఉ॥ 10:30 గం॥లకు
టెండరు బిడ్‌లను వేయుటకు ఆఖరు తేది	- 20-08-2024 సా॥ 02:30 గం॥లకు
టెండరు బిడ్‌లను తెరచు తేది	- 20-08-2024 సా॥ 3:00 గం॥లకు

కమిషనర్,
నగరపాలక సంస్థ, గుంటూరు

CHANGE OF NAME

I, **Ramisetti Jhansi Lakshmi**, Wife of Mr. R. Satyanarayana, R/o. Flat No. 401, D.No. 31-2-777, Usha Smart valley, Bindu Block, Somepalli Gardens, Gorantla, Have changed my name to **Vigrahala Jhansi Lakshmi**, W/o. Mr. Ramisetti Satya Narayana.

By
Vigrahala Jhansi Lakshmi

CHANGE OF NAME

I, **NAGAKALYAN CHAKRAVARTHI** (Old Name), S/o. **DALAVAI SUBBARAO**, Resident of D.No.26-4-18, Nagarampalem, Guntur - 522004, Guntur District, Andhra Pradesh. I have changed my name from **NAGAKALYAN CHAKRAVARTHI** to **DALAVAI NAGA KALYAN CHAKRAVARTHI** (New Name). Hereafter my name is known as **DALAVAI NAGA KALYAN CHAKRAVARTHI** (new Name).

CHANGE OF NAME

I, **CHANGALASETTY SITARAMAIAH** (Old Name), S/o. **CHENGALASETTY SESHAIAH**, Resident of Door No.4-19-129/1, 2nd Lane Vikas Nagar, Guntur, Guntur District - 522006, Andhra Pradesh. I have changed my name as **CHENGALASETTY SITARAMAIAH** (New Name) S/o. **CHENGALASETTY SESHAIAH**. Hereafter my name is known as **CHENGALASETTY SITARAMAIAH** (New Name) S/o. **CHENGALASETTY SESHAIAH**.

CHANGE OF NAME

I, **CHANGALASETTY CHANDRAVALI** (Old Name), W/o. **CHENGALASETTY SITARAMAIAH**, Resident of Door No. 4-19-129/1, 2nd Lane Vikas Nagar, Guntur, Guntur District - 522006, Andhra Pradesh. I have changed my name as **CHANDRAVALI CHENGALASETTY** (New Name) W/o. **CHENGALASETTY SITARAMAIAH**. Hereafter my name is known as **CHANDRAVALI CHENGALASETTY** (New Name) W/o. **CHENGALASETTY SITARAMAIAH**.

CHANGE OF NAME

I, **PONUGOTI GOWRY** (Old Name), W/o Chinna Peraiah, 152-1, Main Road, Konakanchivari Palem(V), Rompicherla (M), Palnadu Dt., A.P., I have changed my name to **PONUGOTI GOWRI**(New Name). Hereafter my name known as **PONUGOTI GOWRI.**

VIRAT CRANE INDUSTRIES LTD.,

CIN No: L74999AP1992PLC014392 Website: www.cranegroup.in
D.No. 25-18-54,OPP.Crane Betel Nut Powder Works Office, Main Road, Sampath Nagar, GUNTUR. Ph.: 0863-2223311

STATEMENT OF UN-AUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED ON 30-06-2024 (Rs.In Lakhs)

Sl. No.	Particulars	Quarter Ended 30-06-2024 (Unaudited)	31-03-2024 (Audited)	30-06-2023 (Unaudited)	Year Ended 31-03-2024 (Audited)
1	Total Income from Operations	3098.66	3605.27	3263.14	13452.91
2	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items)	294.69	399.90	237.64	1144.39
3	Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items)	294.69	399.90	237.64	1144.39
4	Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items)	220.52	399.90	177.83	1012.26
5	Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	220.52	399.90	177.83	1012.26
6	Equity Share Capital	2042.38	2042.38	2042.38	2042.38
7	Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous year	4559.88	4365.19	3431.92	4365.19
8	Earnings Per Share (of Rs.10/- each) (for Continuing and discontinued operations) - Basic: Diluted:	1.08 1.08	1.96 1.96	0.87 0.87	4.96 4.96

Notes : 1) The above results for the quarter ended June 30, 2024 were reviewed and recommended by the audit committee and approved by the Board of Directors in its meeting held on 07-Aug-2024. These Results for the quarter ended June 30, 2024 have been reviewed by the statutory auditors of the company in terms of Regulation 33 of the SEBI (Listing obligations and Disclosure Requirements) Regulations 2015 (as amended). They have given an unqualified report on the above results.
2) This statement has prepared in accordance with the Companies (Indian Accounting Standards) Rules, 2015 (Ind AS) (as amended) prescribed under section 133 of the Companies Act. 2013 (as amended) and other recognised accounting practices and policies to the extent applicable.
3) During the F.Y. 2023-24, the company took legal action against the proprietor of the cold storage and the in-charge of Sree Lakshmi Swamy Frozen Foods for not releasing the goods needed for the production of finished goods as per the agrement with them for storing the goods. The value of inventory stored in this godown is Rs. 4.75 Crores. Management is taking necessary stringent actions and the process of releasing thye goods from this godown is underway. Due to this, no provision for impairment has been made till date.
4) The Company is presently operating in only one business segment i.e.. Dairy Products.
5) The Indian Parliament had approved the Code on Social Security, 2020 ("Code") in September, 2020 relating to employee benefits i.e., benefits during employment as well as post-employment. The same had also received Presidential Assent. The Ministry of Labour and Employment had released draft rules for the Code on November 13, 2020, and had invited suggestions from stakeholders, which are under active consideration by the Ministry. The Company will assess the impact once the subject rules are notified and will give appropriate impact in its financial statements in the period in which, the Code becomes effective and the related rules to determine financial impact are published.
6) Previous period figures are re-arranged/re-grouped wherever necessary, in line with the current period presentation.
7) The detailed above said financial results is also available on the website: https://viratcraneindustries.com

Place : GUNTUR
Date : 08-08-2024

on behalf of the Board of Directors
Sd/- G.V.S.L. KANTHA RAO
(Managing Director)

CRANE INFRASTRUCTURE LIMITED

CIN NO : L45209AP2008PLC059135 Website: www.cranegroup.in
D.No. 25-18-54,OPP.Crane Betel Nut Powder Works Office, Main Road, Sampath Nagar, GUNTUR. Ph.: 0863-2223311

STATEMENT OF UN-AUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED ON 30-06-2024 (Rs. in Lakhs)

Sl. No.	Particulars	Quarter Ended 30-06-2024 (Unaudited)	31-03-2024 (Audited)	30-06-2023 (Unaudited)	Year Ended 31-03-2024 (Audited)
1	Total Income from Operations	31.24	51.08	251.78	355.39
2	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items)	21.63	41.05	112.15	187.13
3	Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items)	21.63	41.05	112.15	187.13
4	Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items)	17.73	33.73	83.86	144.97
5	Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	17.73	33.73	83.86	144.97
6	Equity Share Capital	724.20	724.20	724.20	724.20
7	Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous year	600.43	582.69	521.59	582.69
8	Earnings Per Share (of Rs.10/- each) (for Continuing and discontinued operations) - Basic: Diluted:	0.24 0.24	0.47 0.47	1.16 1.16	2.00 2.00

Note : 1) The results for the quarter ended June 30, 2024 were recommended by the audit committee and approved by the Board of Directors in its meeting held on 07-August- 2024. The above results for the quarter and 12 months ended March, 2024 have been reviewed by the statutory auditors of the company in terms of Regulation 33 of the SEBI (Listing obligations and Disclosure Requirements) Regulations, 2015. However, the Company's Management has excercised necessary due deligence to ensure that the financial results provide a true and fair view of its affairs.
2) The format for un-audited quarterly results as prescribed in SEBI's circular CIR/CFD/CMD/15/2015 dated: November 30, 2015 has been modified to comply with requirements of SEBI's circular dated July 5, 2016 IND AS and schedule III, (Divison II) to the Companies Act, 2013 applicable to companies that are required to comply with IND AS.
3) Previous period figures are re-arranged/ re-grouped wherever necessary.
4) The detailed above said financial results is also available on the website: https://craneinfrastructure.com

Place: GUNTUR
Date : 08-08-2024

By order of the Board
Sd/- K.PRAVEEN
(Executive Director)

నేటి నుంచి ఏఐఎస్ఎఫ్ క్రీడా, సాంస్కృతిక పోటీలు

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం, ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఈ నెల 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు నియోజకవర్గ స్థాయిలో గల స్కూల్ విద్యార్థులకు క్రీడా, సాంస్కృతిక వేడుకలు నిర్వహిస్తున్నామని ఏఐఎస్ఎఫ్ చిలకలూరిపేట నియోజకవర్గ అధ్యక్షుడు మేకపోతుల నాగేశ్వరరావు,సీపీఐ ఏరియా ఇన్‌చార్జ్ కార్యదర్శి నాగభైరు రామ సుబ్బాయమ్మలు చెప్పారు. గురువారం సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ నాయకులు చేసిన ఉద్యమాలు, సాధించిన విజయాలు, స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకోవటానికి ఇటు వంటి వేదికలు ఉపయోగ పడతాయన్నారు. అన్ని పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ ఇన్‌చార్జ్ బొంతా భగత్ సింగ్, సంఘ ఉపాధ్యక్షులు మెగావత్ సాయి నాయక్, నాయకులు పాత పట్నం గోపిచంద్, దాసరి హేమంత్, మేకపోతుల మధు, లోకేష్ నాయక్, అన్నం శ్రీనివాస్ పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు : కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: పట్టణంలోని కోడెల శివ ప్రసాద్ క్రీడా ప్రాంగణంలో ఆగస్టు 15న నిర్వహించనున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్ సూరజ్, జిల్లా అదనపు ఎస్పీ, అధికారులతో కలిసి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ హాల్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికా రులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు అరుణ్ బాబు మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహి ం చాలన్నారు. ఇందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వ యంతో వ్యవహరించి వేడుకలను విజయవంతం చేయాలన్నారు. పోలీసు, ఎన్.సి.సి. విభాగాల వారు గార్డ్ ఆఫ్ ఆనర్, పరేడ్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై దృష్టి సారించాలని, సమన్వయం చేసుకోవాలని సూచించారు. వేడుకులకు వచ్చే అతిథులకు, సామాన్య ప్రజలకు, విద్యార్థులకు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆర్డీవో సరోజిని, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై వరి విత్తనాలు

విశాలాంధ్ర-శావల్యాపురం : రైతు భరోసా కేంద్రాలలో రైతులకు ఏపీ సీడ్స్ ద్వారా సబ్సిడీపై వరి విత్తనాలు అందజేస్తామని ఎంఏఓ రామినేని రామారావు అన్నారు. మండలంలోని స్థానిక వ్యవసాయ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ బీపీటీ 5204 రకం 25 కేజిలు సబ్సిడీ పోను రూ.920, ఎంటీయూ 1224 రకం 25 కేజిలు సబ్సిడీ పోను రూ.920, కేఎన్ఎం 1638 రకం 30 కేజిలు సబ్సిడీ పోను రూ.1065, ఎన్ఎల్ఆర్ 34449 రకం 30 కేజిలు సబ్సిడీ పోను రూ.1065, ఎంటియూ 1121 రకం సబ్సిడీ పోను 30కేజీలు రూ. రూ.1044 చెల్లించి పొందాలని కోరారు. రైతూలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కీచక ఉపాధ్యాయుడికి దేహశుద్ది

విశాలాంధ్ర - కారంపూడి: స్థానిక మోడల్ పాఠశాలలో ఇంగ్లీషు సబ్జెక్టు బోధించే ఉపాధ్యాయుడు విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని విద్యార్థినుల తల్లిదండ్రులు ఆ కీచక ఉపాధ్యాయుడు, అతనికి సహకరించిన ప్రిన్సిపాల్‌కు దేహశుద్ధి చేసి పోలీసులుకు అప్పగించిన సంఘటన గురువారం జరిగింది. మోడల్ పాఠశాలలో చదువుతున్న ఐదుగురు విద్యార్థినుల పట్ల కీచక ఉపాధ్యాయుడు తరచు అసభ్యకరంగా ప్రర్తిస్తున్నాడని విద్యార్థినులు ఫిర్యాదు చేశారు. ఒక్కో విద్యార్థిని ల్యాబ్‌కు పిలుచుకువెళ్లి తమను యిబ్బంది పెట్టేవాడని తెలిపారు. కీచక ఉపాధ్యాయుడు ప్రవర్తనను భరించలేని విద్యార్థి నెల రోజులుగా పాఠశాలకు వెళ్లకుండా ఇంట్లోనే ఉన్నానని తెలిపింది. హాస్టల్‌లో ఉన్న విద్యార్థీ నులు మాట్లాడుతు కీచక ఉపాధ్యాయుడుని వార్డెన్ హాస్టల్‌లోకి అనుమంతిం చేదని, అక్కడకి వచ్చి అక్కడున్న విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించేవాడని తెలిపారు. బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది విద్యార్థీ నుల జీవితాలతో ఆడుకుంటున్నారని విద్యార్థినుల తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. కీచక ఉపాధ్యాయుడు గతంలో పని చేసిన పాఠశాలలోను విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి సస్పెండ్ అయ్యాడని తెలిపారు. కీచక ఉపాధ్యా యుడుపై పోక్సోచట్టం పెట్టి అరెస్టు చేసి న్యాయంచేయాలని కోరారు. బోధన సిబ్బందిని తక్షణమే బదిలీ చేయాలని విద్యార్థినుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

14 వరకు మలబార్‌లో 'మైన్' డైమండ్ ప్రదర్శన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక లక్ష్మీపురంలో ఉన్న మల బార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూం లో ఈ నెల 14వ తేదీ వరకు మంచి మన్నిక కలిగిన 'మైన్' డైమండ్స్ ప్రదర్శన జరుగుతుందని షోరూమ్ హెడ్ నదీర్, మార్కెటింగ్ మేనేజర్ గోపి కిరణ్ పేర్కొన్నారు. ప్రముఖ డాక్టర్ శ్రీవిద్య కోనేరు, పారిశ్రామికవేత్త పెద్ది రమణ, ఇతర సిబ్బంది 'మైన్' డైమండ్స్ ప్రదర్శనను గురువారం ఘనంగా ప్రారంబించారు. డాక్టర్ శ్రీవిద్య షోరూమ్‌లో ప్రదర్శించిన వివిధ ఆకృతులకు సంబందించిన డైమండ్స్‌ను ఆమె షోరూమ్ మొత్తం కలియ తిరిగి తిలకించారు. అనంతరం ప్రదర్శనలో ఉంచిన మైన్ డైమండ్స్‌కు సంబందించిన జూవెలరీలను ధరించి వావ్ అనిపించారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ స్త్రీ, పురుషులు ప్రతిరోజు ధరించే విధంగానూ అలాగే ఫంక్షన్లకు ధరించే వివిధ రకాల మైన్‌కు సంబంధించిన డైమండ్స్‌ను వినియోగదారులకు పట్టణంలోని ఇతర జూవెలరీ షోరూమ్‌లలో కంటే రీజనబుల్ రేట్లతో అందుబాటులో ఉంచటం సంతోషించ దగ్గ విషయమన్నారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారు అందిస్తున్న ఇటువంటి అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొనుగోలుదారులు, షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

అబాకస్‌ను బోధించడంలో మెరుగైన ఫలితాలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: అబాకస్‌ను సంఖ్యా వ్యవస్థ, అంకగణితం బోధించడంలో ఉపయోగించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని జైన్ హై స్కూల్ డైరెక్టర్ డాక్టర్ మొహమ్మద్ మున్ను అన్నారు. గురువారం ప్రపంచ అబాకస్ దినోత్సవ సందర్భంగా జైన్ హైస్కూల్లో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్ను మాట్లాడుతూ పురాతన ప్రపంచంలో అబాకస్‌లు ఒక ఆచరణాత్మక గణన సాధనమని అన్నారు. తమ విద్యాసంస్థలో అబాకస్ ద్వారా గణితంలో అద్భుత మైన విజయాలు సాధిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీయడానికి ఇలాంటి అబాకస్ వంటి విద్య ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గణితంలో సంక్లిష్టమైన అంశాలను తెలుసుకొని స్వతంత్ర పరిశోధనలు నిర్వహించేలా ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు అబాకస్‌ను ప్రయోగాత్మకంగా నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. మారుతున్న సాంకేతిక నైపుణ్యాలను తీసుకొని వాటిని విద్యావ్యవస్థలో ప్రవేశపెట్టి విద్యార్థులను అత్యున్నతులగా తీర్చిదిద్దడంలో తమ జైన్ హై స్కూల్ ముందు వరుసలో ఉంటుందని ఆయన చెప్పారు. ఈ ప్రిన్సిపాల్ పి కనకదుర్గ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలి

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక లాయర్స్ స్ట్రీట్, అలాగే ముసలారెడ్డి ఆసుపత్రి ప్రాంతం ప్రతిరోజు గంట, గంటకు ట్రాఫిక్ స్పందించిపోయి ప్రజలు, ద్విచక్ర వాహనదారులు నరక యాతన పడుతున్నారు. ముసలారెడ్డి ఆస్పత్రి ప్రాంతంలో నాలుగు జాతీయ బ్యాంకులు ఉండటంతో ఖాతాదారులు బ్యాంకులకు వెళ్లేందుకు ట్రాఫిక్ స్తంభించి పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాగా ఈ ప్రాంతాలలో హోల్ సేల్ కిరాణా షాపులు, బియ్యం కొట్లు పలు హోల్ సేల్స్ వ్యాపారాలు ఉండటంతో ఆటోలు, లారీలు సరుకులు లోడింగ్, అన్లోడింగ్ చేసే సమయాలలో ట్రాఫిక్ పూర్తిగా గంటల తరబడి స్తంభించబోతున్నది. ముడుపులకు అలవాటు పడిన పలువురు పోలీస్ సిబ్బంది ఆ ప్రాంతాల వైపు కనపడరు. ఎమ్మెల్యే ఆ రోడ్డులో వచ్చే సమయంలో మాత్రం పోలీసులు హడావుడి చేస్తుంటారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు లాయర్స్ స్ట్రీట్ లో ప్రధాన బ్యాంకులు వద్ద, ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్య నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

కస్తూర్బా పాఠశాలను సందర్శించిన జడ్జి

విశాలాంధ్ర-మాచర్ల: చట్టం న్యాయ వ్యవస్థల పట్ల ప్రతి విద్యార్థి అవగాహన పెంచుకోవాలని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ అధ్యక్షులు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్ శ్రీనివాస్ కళ్యాణ్ అన్నారు. పట్టణంలోని కస్తూరిభా పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. జడ్జి శ్రీనివాస్ కళ్యాణ్ మాట్లాడుతూ సమాజంలో ఎవరికైనా అన్యాయం జరిగితే న్యాయ వ్యవస్థల పట్ల అవగాహన ఉన్నప్పుడే న్యాయపోరాటానికి ముందుకెళ్లేందుకు సాధ్యమవుతుందన్నారు. హక్కులకు భంగం కలిగినప్పుడు న్యాయ వ్యవస్థను ఆశ్రయించవచ్చన్నారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. పాఠశాలలో విద్యార్థులకు అంది స్తున్న మెనూను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో బార్ అసోసి యేషన్ సభ్యులు జూపల్లి శ్రీనివాసరావు, సీనియర్ న్యాయవాదులు వై శ్రీహరి, జి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌కు పరంజ్యోతి ఎంపిక

విశాలాంధ్ర-వినుకొండ : నియోజకవర్గంలోని, నూజెండ్ల మండలం, మారేళ్ల వారి పల్లి గ్రామానికి చెందిన బీటెక్ విద్యార్థి క్రొత్త పరంజ్యోతి విద్యార్థి లండన్‌లో యూనివర్సిటీ ఆఫ్ బ్రిస్టల్ లో ఎమ్మెస్ చేయడానికి ఉన్నత చదువుకై భారతదేశ ప్రఖ్యాతి చెందిన నేషనల్ ఓవర్సీస్ స్కాలర్షిప్ స్కీం ద్వారా ఎంపిక అవటం జరిగింది. పరంజ్యోతి మాట్లాడుతూ భారత దేశంలో 125 మంది సెలెక్ట్ అవ్వగా మన ఆంధ్రప్రదేశ్ నుంచి నలుగురు ఎంపిక కాగ వారిలో నేను ఒకన్ని అవటం సంతోషంగా ఉందని భారత ప్రభుత్వానికి హృదయ పూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. గురువారం పట్టణంలోని ఇందిరా నగర్‌లో వే టు లైఫ్ చర్చి ఆవరణలో అసోసియేషన్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ క్రిస్టి యన్ కౌన్సిల్ వారి ఆధ్వర్యంలో పరంజ్యోతి ని దుశ్శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏఐసీసీ పల్నాడు జిల్లా అధ్యక్షులు హైడ్ రాజు, పల్నాడు జిల్లా పొలిటికల్ వింగ్ అధ్యక్షులు ప్రసన్నకుమార్, దేవప్రసాద్, రాజేంద్రప్రసాద్, అజరయ్య, ప్రసన్న కుమార్, ప్రభాకర్, రూబేన్ తదితరులు పాల్గొని సత్కరించి, అభినందనలు తెలిపారు.

కౌశల్ మహోత్సవ్, ఉద్యోగ సంసిద్ధత కార్యక్రమం ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దృష్టికి అనుగుణంగా, నైపుణ్యాభివృద్ధి వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ (ఎంఎస్డిఇ) మద్దతుతో నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎస్డిసి)) బిజ్నోర్‌లో 'కౌశల్ మహోత్సవ్: ఉద్యోగ సంసిద్ధత కార్యక్రమం' ప్రారంభించినట్లు ప్రకటించారు. నైపుణ్యాభి వృద్ధి & వ్యవస్థాపకత మంత్రి జయంత్ చౌదరి మార్గనిర్దేశం చేసిన ఈ చొరవ, నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి అభివృద్ధికి బిజ్నోర్‌ను కీలక కేంద్రంగా మార్చడం లక్ష్యంగా పేట్టుకుంద న్నారు. పార్లమెంటు సభ్యుడు చందన్ సింగ్ చౌహాన్ తన ప్రసంగంలో, "స్కిల్ డెవలప్‌మెంట్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మంత్రిత్వ శాఖ 2014 నుండి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కలల ప్రాజెక్ట అన్నారు. మంత్రి జయంత్ చౌదరి యొక్క డైనమిక్ నాయకత్వంలో, ఈ మంత్రిత్వ శాఖ స్థిరంగా పనిచేస్తోంద న్నారు. ఎన్ఎస్డీసీ అభివృద్ధి చేసిన సిద్ యాప్ ఒక గేమ్ ఛేంజర్‌గా ఉంటుందనీ, ఇది మన యువతను సరైన ఉద్యోగాలు ప్రభుత్వ పథకాలతో అనుసం ధానిస్తుందన్నారు. "రాబోయే సంవత్సరాల్లో, ప్రపంచ వ్యాప్తంగా 100 కోట్ల మంది ప్రజలు ఉద్యోగ మార్కెట్‌లోకి ప్రవేశిస్తారన్నారు. ఈ అవకాశాల కోసం యువతను సిద్ధం చేయడానికి, దేశం వారిని ఉద్యోగాలకు సిద్ధం చేయడంపై దృష్టి పెట్టాలన్నారు.

కోనంకిలో ఈ-పంట నమోదు కార్యక్రమం

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : మండలంలోని కోనంకి గ్రామంలో గురు వారం క్షేత్రస్థాయిలో ఈ-పంట నమోదు కార్యక్రమం నిర్వహించారు. పిడుగురాళ్ల మండల వ్యవసాయ అధికారి ఎన్.శ్రీనివాస్ రెడ్డి పంట నమోదు కార్య క్రమాన్ని పర్యవేక్షించారు. పంట సాగుచేయు ప్రతి ఒక్క రైతు పంట నమోదు చేయించుకోవాలన్నారు. తప్పనిసరిగా ఈకేవైసీ కూడా చేయించుకోవాలని తెలిపారు. సున్నావడ్డీ రుణాలు, ప్రకృతి వైపరీత్యాల వలన పంట నష్టం జరిగితే పంట నష్టపరిహారం, వ్యవసాయ ఉత్పాదకాలు మీద రాయితీ వంటి ఉపయోగాలున్నాయన్నారు. ఆధార్ కార్డ్ జిరాక్స్, 1బి / పట్టా పాస్ బుక్ జిరాక్స్, ఆర్ఓఎఫ్ఆర్ పట్టా/ ఎండోమెంట్ రసీదు జిరాక్స్‌లను తీసుకొని రైతు సేవ కేంద్రంలో ఈ-పంట నమోదు చేసు కోవలసిందిగా కోరారు. కార్యక్రమంలో కోనంకి వీఆర్వో కె.దేవ సహాయం, వ్యవసాయ సహాయకులు కె.రాజశేఖర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

స్వామినాధన్ సేవలు మర్చిపోలేనివి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సైన్సు, సమాజానికి స్వామినాధన్ జీవితం అంకితమని ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ కోట సురేష్ కొనియాడారు. వ్యవసాయ రంగానికి, ఆహార భద్రతకు ఏఎస్ స్వామినాధన్ చేసిన విశిష్ట సేవలను ఎవరూ మర్చిపోలేరని, ఆకలిపై పోరాటం జరిపిన శాస్త్రవేత్తగా దేశ చరిత్రలో స్వామినాధన్ నిలిచిపోతారని ఆయన ప్రశంసించారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో స్వామినాధన్ జయంతి కార్యక్రమం గురువారం జరిగింది. స్వామినాధన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ సురేష్ మాట్లాడుతూ శాస్త్ర ఆధారిత వ్యవసాయం, గ్రామీణాభివృద్ధిలో అద్భుతమైన కృషి చేసిన స్వామి నాధన్ ముందుండి నడిపించిన హరిత విప్లవం నేడు శాస్త్ర విజ్ఞానంలో లోతుగా పాతుకుపోయి కొనసాగుతూనే ఉన్నాన్నారు. ఓ దశాబ్దం క్రితం జాతీయ ఆహార భద్రత చట్టం ఆమోదం పొందటంలో స్వామినాధన్ చేసిన కృషి కీలకమైందన్నారు. అనంతరం అభ్యుదయ రైతు శ్రీనివాసరావు మాట్లాడుతూ సుస్థిర వ్యవసాయం కోసం తపించిన స్వామినాధన్ మానవ పురోగతి, పర్యావరణ, సుస్థిరతల మధ్య సున్నితమైన సమతుల్యం ఉండాలని చెప్పేవారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, కొండా శివరామిరెడ్డి, సాయిరాం, సత్యన్నారాయణ ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఎస్ఎంసీ ఎన్నికలు

విశాలాంధ్ర-శావల్యాపురం : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో నిర్వహించిన ఎస్ఎంసీ ఎన్నికలు ప్రశాంతంగా ముగి శాయని ఎంఈఓ మద్దికుంట సాంబశివరావు తెలిపారు. స్థానిక మానవ వనరుల కేంద్రంలో గురువారం ఆయన మాట్లా డుతూ మండలంలో 5 జడ్పీ, 2 ప్రాథమికోన్నత, 32 ప్రాథమిక పాఠశా లలు ఉండగా ఒక్క వేల్పూరులోని మెయిన్ ప్రాథమిక పాఠశాలలో మాత్రమే కోరం సరిపోక ఎన్నికను వాయిదా వేశామని, అలాగే మతుకుమల్లి జడ్పీ పాఠశాలలో మాత్రమే చైర్మన్‌ని ఎన్నుకొనేందుకు ఇరువురు మధ్య పోటీ జరిగినట్లు తెలిపారు. తొలుత మండలంలోని అన్ని పాఠశాలలో ఒక్కో తరగతికి ముగ్గురు చొప్పున సభ్యులను ఎన్నుకొన్నారని, ఎన్నుకున్న సభ్యులంతా కలిసి చైర్మన్, వైస్ చైర్మన్లను ఎన్నుకొన్నారన్నారు. 38 పాఠశాలలో చైర్మన్, వైస్ చైర్మన్లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారని, మతుకుమల్లి జడ్పీపాఠశాలలో మల్లిడి రామాంజమ్మ, శివాది పాపారావు పోటీపడగా రామాంజ మ్మకు 9 ఓట్లు, పాపారావుకు 6ఓట్లు వచ్చాయి.కారుమంచి జడ్పీ పాఠశాల చైర్మన్‌గా తొజేటి రఘు బాబు, వైస్ చైర్మన్‌గా మండె సుజాత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎంపీడీఓ కొర్రపాటి కవిత చౌదరి, ఎస్సై చల్లా సురేష్, ఎంఈఓ2 పుసులూరి లలిత కుమారి పర్యవేక్షణ చేశారు.

బాలకృష్ణ కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-మాచర్ల : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఏసీ టెక్నీషియన్ దాసరి బాలకృష్ణ(35) కుటుంబానికి ఏపీఎస్ ఆర్టీసీ టీడబ్ల్యూఎఫ్ యూనియన్ అధ్యక్షులు మసూద్ జానీ శుక్రవారం ఆర్థిక సాయం అందజేశారు. మసూద్ జానీ మాట్లాడుతూ చిన్న వయసులోనే బాలకృష్ణ మృతి బాధాకరమన్నారు. ఆయన కుటుంబానికి యూనియన్ అండగా ఉంటుందన్నారు. ఏసీ టెక్నీషియన్ వృత్తిని నమ్ముకొని రాష్ట్రవ్యాప్తంగా 80 వేల మంది కార్మికులు ఉన్నారన్నారు. నాటి జగన్ పాలనలో ఏసీ టెక్నీషియన్ కార్మికుల జీవితాలకు భరోసా లేకుండా పోయిందన్నారు. వారినాదుకోవటంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. ఎన్నో సంఘాలకు న్యాయం చేకూర్చే కార్మిక శాఖ ఏసీ టెక్నీషియన్లను మాత్రం దూరం పెట్టిందన్నారు. గత ప్రభుత్వంలో ఉన్నతాధికారులకు పలుమార్లు విన్నవించుకున్న ఫలితం దక్కలేదన్నారు. కుటుంబ యాజమాని చనిపోయి ఆ కుటుంబం రోడ్డున పడితే ప్రభుత్వానికి బాధ్యత లేదా అని ప్రశ్నించారు. కనీసం నూతన ప్రభుత్వంలోనైనా ఏసీ టెక్నీషియన్లను గుర్తించి అన్ని సంఘాలతో పాటు వారికి కూడా గుర్తింపు కార్డులను మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం బాలకృష్ణ కుటుంబ సభ్యులకు రూ.50 వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ పల్నాడు జిల్లా అధ్యక్షులు దాసరి రమేష్, రాష్ట్ర కోశాధికారి వీర శంకర్ యాదవ్, రఘురాం రెడ్డి, సయ్యద్ మీర్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

కొల్లి శివారెడ్డి కృషి ఎనలేనిది

విశాలాంధ్ర-ఫిరంగిపురం : మండలంలోని సుదురుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి స్థానికులు, ప్రముఖ టీడీపీ సీనియర్ నాయకులు కొల్లి శివారెడ్డి చేసిన సేవలు ఎనలేనివని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి ఇమ్మానియేలు కొనియాడారు. మండలంలో ఎస్ఎంసీల ఎన్నికలు సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన పేరెంట్స్ కమిటీ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన శివారెడ్డి ముందుగా స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన నాగార్జునను, వైస్ చైర్మన్ జోస్న, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించిన హెచ్ఎంను అభినందించారు. వైస్ చైర్మన్ పుల్లగూర జోస్న, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణకారుల అభ్యున్నతితో గౌరవంగా జీవించాలి

విశాలాంధ్ర- తెనాలి : స్వర్ణకారులు సమాజంలో అభివృద్ధి ఆకాంక్షించి గౌరవంగా జీవించాలని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. గురువారం పాతరాజ్యం టాకీసులో కామక్షి స్వర్ణ సహకారసంఘం నూతన కార్యవర్గ సభ్యుల పదవీ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. బంగారు వస్తువుల పనితనానికి తెనాలికున్న మంచి పేరును అలాగే కొనసాగించాలని దాదాపు 6000 మంది పనివారల సంక్షేమం ఆరోగ్యం అభివృద్ధి కాపాడాల్సిన బాధ్యత తమకుందన్నారు. ముఖ్యంగా పనివారలు చాలా ఇరుకైన గదులలో పనిచేస్తూ విషవాయువులు పోగపీల్చడం వలన అనారోగ్యం పాలవుతున్నారని వారికి మున్సిపల్ ఆఫీసు ప్రక్కన గల నిర్మాణంలోని భవనం స్వర్ణకారులకు గౌరవ కేంద్రమంత్రి పెమ్మసాని స్థానిక మంత్రి నాదెండ్ల మనోహర్‌ల అనుమతులతో కేటాయించనున్నామని చెప్పారు. అధ్యక్షుడు శ్రీనివాస్, సెక్రటరి యస్.నాసర్, ట్రెజరర్ యం.శ్రీనివాసరావులను అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణంలోని ప్రముఖ నాయకులు, నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు నిర్వహించేందుకు చర్యలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరపడానికి తగిన చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్(ఎఫ్ఏసీ) ఎస్.హరికృష్ణ అధికారు లను ఆదేశించారు. అదేవిధంగా జిల్లా వేడుకల్లో ప్రదర్శించే శకటం నగరపాలక సంస్థలో జరుగుతున్న అభివృద్ధి పనులకు అద్దం పట్టేలా, ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ల కాన్సెప్ట్ ఉండాలని సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై తీసుకోవాల్సిన చర్యలపై గురువారం అధికారులకు ఆయన ఉత్తర్వులు జారీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు జీఎంసీ ప్రధాన కార్యాలయం, ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. . ఇప్పటికే నగరంలో 7 ప్రాంతాల్లో అన్నా క్యాంటీన్లను ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. వేడుకల నిర్వహణ ఏర్పాట్లకు సంబంధించి విభాగాల వారీగా అధికారులకు విధులు కేటాయిస్తామని, అందుకు తగిన విధంగా వేడుకల విజయవంతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని అన్నారు.

పిడుగురాళ్లలో న్యాయ అవగాహన సదస్సు

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : న్యాయ సేవాధికారి సంస్థ, అమరావతి వారి ఆదేశానుసారం, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ గుంటూరు వారి సూచనల మేరకు పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ సహకారంతో పట్టణ ప్రాథమిక హెల్త్ సెంటర్ పిడుగురాళ్లలో న్యాయ అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. న్యాయమూర్తి ఎం.మురళీ గంగాధరరావు మాట్లాడుతూ ఆదివాసీ పరిరక్షణ, అమలు పథకం 2015ను అమలు చేయాలన్నారు. మారుమూల గిరిజన ప్రాంతాలలో నుంచి వచ్చిన పేషెంట్లకు తగిన వైద్య సదుపాయాలు అమలు చేయాలన్నారు. వారికి గల న్యాయమైన పరమైన హక్కులు తెలియజేశారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కుమారస్వామి మాట్లాడుతూ మెడికల్ సిబ్బంది ప్రతి వారం ట్రైబల్ గ్రామాలకు వెళ్లి వారికి వైద్య సేవలు అందించాలన్నారు. పేషంట్ల ఆరోగ్యానికి సంబంధించి ప్రాథమిక సలహాలు వైద్య సేవలు అందించాలని కోరారు. బార్ అసోసియేషన్ సెక్రటరీ కె.వెంకటేశ్వర్లు, ఎం.జాకబ్, జి.రమేష్, పారా లీగల్ వలంటీర్ నాగార్జున, పట్టణ ప్రాథమిక హెల్త్ సెంటర్ వైద్యాధికారి అనిల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలో ఎడతెరిపిలేని వర్షం

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో మంగళవారం సాయంకాలం నుంచి పిడుగురాళ్ళ మండల పరిధిలో ఎడతెరిపి లేకుండా వర్షాలు పడుతున్నాయి. ఎడతెరిపి లేని వర్షంతో విద్యార్థులు, ప్రయాణికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామాలలోని రహదారులు చిత్తడిగా మారడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ప్రస్తుతం మిరప వేసిన రైతులు ఈ వర్షం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఏప్రిల్, మే నెలలో వేసిన పత్తి పైరు గూడ, పిందె దశలో ఉండటం వల్ల నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు తెలుపుతున్నారు. గ్రామాలలో ఉన్న ఇనుప విద్యుత్ స్తంభాల దగ్గర అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు అవగాహన

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లాలోని యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మిక సంస్థ సౌజన్యంతో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి కొండ సంజీవరావు ఒక ప్రకటనలో తెలిపారు. పరిశ్రమలు స్థాపించా లనే ఆసక్తి ఉన్న యువతీ యువకులు నరసరావుపేట పట్టణంలోని లింగం గుంట్ల ఎన్ఎస్పి ప్రాంగణంలో ఉన్న నెక్ ట్రైనింగ్ సెంటర్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని, ఫోన్ నెంబర్ 9160200652 కు సంప్రదించాలని సంజీవరావు అన్నారు.

బుద్ధదేవ్ భట్టాచార్య మృతి తీరని లోటు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : సీపీఎం నేత పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య ఇక భౌతికంగా లేకపోవటం ఒక లోటని కమ్యూనిస్టు ఇండియా జాతీయ కార్యదర్శి తోట సంగమేశ్వర రావు(సంగమ్) ఒక ప్రకటనలో తెలిపారు. కమ్యూనిజం ఒక ముందడుగు వేయాల్సిన కీలక సమయంలో కొత్తతరం కమ్యూనిజం వైపు అంతగా ఆకర్షితం కాని కాలంలో పాతతరం కనుమరుగైపోతూ ఉండడం ఒక సంధి దశ అని, ఇలాంటి దశలో తరాల అంతరం లేకుండా నిరంతరాయ కొనసాగింపు వైపు కమ్యూనిస్టు శ్రేణులు అడుగులు వేయాలని ఆయన అన్నారు.

శుభ్రతతో డయేరియాను నిర్మూలించవచ్చు

విశాలాంధ్ర-సూజెండ్ల : మండలంలోని పువ్వాడ గ్రామపంచాయతీ పరిధిలో గల కొత్త కొత్తపాలెం గ్రామంలోని ఎంపీపీ పాఠశాలలో మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య ఆధ్వర్యంలో గురువారం స్టాప్ డయేరియాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీహెచ్ఓ మస్తాన్ వలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతిసార వ్యాధి కారణంగా బాల్యంలో మరణాలను తగ్గించడం, సంపూర్ణ ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంతో గ్రామాలలో స్టాఫ్ డయేరియాపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అతిసార వ్యాధి లక్షణాలు ఉంటే 14 రోజుల పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్స్, జింక్ టాబ్లెట్స్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీలేఖ, ఉపాధ్యాయులు బాపూజీ, ఏఎన్ఎం జయ, ఆశా కార్యకర్త రత్నమ్మ పాల్గొన్నారు.

అడ్డరోడ్డులో భూ వివాదం

విశాలాంధ్ర-తాడికొండ : తాడికొండ అడ్డరోడ్డులో గురువారం రైతు, ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి మధ్య భూ వివాదం చోటుచేసుకుంది. 1921లో ఓ దాత ప్రజా ప్రయోజనార్ధం మంచినీటి చెరువును తవ్వించాడు. దానికి పున్నమ్మ చెరువు అనే నామకరణం చేశారు. పున్నమ్మ చెరువుకు సమీపంలో ఉన్న కొందరు రైతులు పున్నమ్మ చెరువులో మంచినీరు నింపుకునేందుకు దాతృత్వంగా కొంత భూమిని కాలువకు ఉచితంగా ఇచ్చారు. అయితే అమరావతి రాజధాని రావడంతో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు దృష్టి పున్నమ్మ చెరువుపై పడింది. రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై మంచినీటి చెరువును కాజేశారు. చెరువును పూడ్చివేశారు. నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం అద్దంకి కృష్ణ అనే వ్యక్తి చెరువు భూమిలో ఉన్నాడు. తాను పారదర్శకంగా భూమిని కొనుగోలు చేశానని తెలియజేస్తున్నారు. అయితే మంచినీటి కోసం ఉచితంగా కాలువ ఇచ్చిన రైతులు తమ భూమిలో తూములను ఏర్పాటు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మీరు తూములను వేయటానికి వీల్లేదు అంటూ అద్దంకి కృష్ణ రైతులతో వాగ్వాదానికి దిగాడు. రైతులు సైతం కృష్ణపై తిరగబడ్డారు. విషయం తెలుసుకున్న స్థానిక సీఐ సిహెచ్ ప్రభాకర్ రావు ఘటనా స్థలానికి చేరుకున్నారు. వివాదాలకు దిగవద్దని ఇరువురిని అక్కడనుంచి పంపారు. ఘటనా స్థలానికి రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బ్రోకర్లు అనేకమంది అక్కడకు చేరుకున్నట్లు తెలిసింది. అన్యాక్రాంతమైన పున్నమ్మ చెరువును కాపాడాలని అనేక సంవత్సరాలుగా సీపీఐ అలుపెరుగని పోరాటాలు కొనసాగిస్తుంది.

శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో శ్రావణమాసం పూజలు

విశాలాంధ్ర-రొంపిచర్ల : స్థానిక హైవే రోడ్డు ప్రక్కన గల శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం శ్రావణమాసం పూజలు జరిగాయి. శ్రావణమాసం తొలి గురువారం ఆలయంలో బాబా వారిని ప్రత్యేకంగా, అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు, విశేష, సహస్రనామ, కుంకుమార్చన పూజలు, అలంకరణ పూజలు జరిగాయి. గ్రామంతో పాటు పరిసర గ్రామ స్థులు, మహిళలు, భక్తులు అధికసంఖ్యలో ఆలయాన్ని సందర్శించి బాబా వారికి ప్రత్యేక పూజలు, అలంకరణ పూజలు నిర్వహించారు. గుడి వద్దకు వచ్చిన భక్తులకు ఆలయ పూజారి కోట బ్రహ్మానందం శ్రావణమాసం విశిష్టత గురించి వివరించారు. ఆలయ ఆవరణలో భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది.